

2లో...

## వాసవి మాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

వాసవి మాత ఆశీస్సులతోప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు,


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27, ఏప్రిల్ 2026 16 పేజీలు







# వడ్డీ.. ఖాకీల.. దందా?

## మధ్యవర్తులకు కాస్ట్లీ దావతులు, వేలల్లో కమిషన్‌లు

సూర్యాపేట

**బ్యూరో, ప్రభాతవార్త :** చట్టాన్ని కాపాడాల్సిన చేతులే సామాన్యుల గొంతు కోస్తున్నారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ వ్యవస్థలోని కొందరు సిబ్బంది అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించాలనే ఆశతో 'కాల్‌మనీ' తరహా వడ్డీ దందాకు పాల్పడుతున్నారు. జిల్లా కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి తన సహచరుడితో కలిసి మధ్యవర్తుల ద్వారా అవసరంలో ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఆకర్షణీయమైన షరతులతో ముందుకొచ్చే వీరు, చివరి దశలో నిబంధనలు మార్చి బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.'మూడు రూపాయల వడ్డీకి డబ్బులు' అంటూ నమ్మకం కల్పించి, లక్షకు రూ.6 వేల వరకు కమిషన్ మధ్యవర్తులు వసూలు

2లో..

ఆస్తి మొత్తం విలువలో కేవలం 20 నుంచి 25 శాతం మాత్రమే అప్పుగా ఇస్తామని చెప్పి, సెక్యూరిటీ పేరుతో ముందుగానే భూములను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఖర్చులన్నీ బాధితులే భరించాల్సి వస్తోందని వాపోతున్నారు. డబ్బులు అవసరమై వచ్చిన వారిని పట్టణంలో పలుచోట్ల భూములు చూపిస్తూ రోజులు గడిపి,

- జిల్లా కేంద్రంలో అప్పుల పేరిట కోట్ల దందా?..
- అవసరాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీ వల...
- సెక్యూరిటీ ముసుగులో భూముల రిజిస్ట్రేషన్...
- లైసెన్స్ లేకుండా సాగుతున్న వడ్డీ వ్యాపారం...
- మూడు రూపాయల మిత్తి పేరుతో దోపిడీ...
- ఉన్నతాధికారుల పట్టించుకోవాలంటూ వేడుకోలు..



2వ పేజీలో..



## జనాభా స్వీయ గణన.. ప్రారంభం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనగణన కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం రెండు విడతల్లో జన గణన చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో మొదటి ఘట్టం ఆదివారం ప్రారంభమైంది. జనాభా స్వీయ గణన ప్రారంభించారు. మే 10వ తేదీ వరకు మొదటి విడతలో భాగంగా జనాభా స్వీయ గణన చేసుకునే అవకాశం కల్పించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనాభా స్వీయ గణన ఆరంభమైంది. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు, సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి.

- మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం
- 33 రకాల ప్రశ్నల వివరాలు నమోదు
- 14 ప్రాంతీయ భాషల్లో వివరాల నమోదు
- రెండు విడతల్లో జనగణన
- ఎన్యుమరేటర్లకు కొనసాగుతున్న శిక్షణ
- డిజిటల్ విధానంలో జనగణన

## నల్గొండలో వ్యభిచార గుట్టు రట్టు

- నలుగురు అరెస్ట్
- కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు
- సిఐ రాఘవరావు వెల్లడి



2వ పేజీలో..

నల్గొండ టౌన్ ఏప్రిల్ 26, ప్రభాతవార్త

నల్గొండ పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ రోడ్, శ్రీనగర్ కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారం శనివారం పోలీసులకు అందింది. ఈ మేరకు సీఐ రాఘవరావు, ఎస్సై సైదులు మరియు వారి సిబ్బంది దాడి నిర్వహించారు. దాడిలో ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఆదివారం పోలీసులు

## నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నిర్వాహకులకు ఆదేశం**

నల్గొండ రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో

2లో

## ఖాకీల వడ్డీ దందా..?

### మొదటి పేజీ తరువాయి..

చివరికి 'భూమి నచ్చలేదు', 'పార్ట్నర్ ఒప్పుకోలేదు' అంటూ వెనక్కి తగ్గుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈలోపు బాధితులు ఇతర మార్గాలు కోల్పోయి తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెబుతున్నారు.

**అవసరాలపై వడ్డీ వల.. భూములపై కన్నేసిన ఖాకీలు :**

సూర్యాపేట పట్టణంలో ఒక వ్యక్తి కి సుమారు రూ.40 లక్షల విలువైన 300 గజాల ప్లాట్ ఉంది. రూ.10 లక్షలు అత్యవసరంగా కావాల్సవుంది. మధ్యవర్తుల ద్వారా డబ్బులు ఇచ్చే వ్యక్తి తో మాట్లాడుతున్నారు. దీంతో బాధితుడు ఎవరికైతే డబ్బులు ఇవ్వాలో వారికి ఒక డేట్ పెట్టాడు. భూమి కుదపెట్టుకొని డబ్బులు ఇస్తా అని చెప్పిన వ్యక్తులు ఆ సమయానికి ఈయకపోగా, చివరి నిమిషంలో మాట మార్చారు. వారి మాట నమ్మి ఇతరులకు కూడా టైమ్ చెప్పుకుంటూ వచ్చాడు. చివరకు ఆ బాధితుడు వేరే వ్యక్తులకు ఇచ్చిన మాట పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.మరో బాధితుడు సుమారు రూ.2 కోట్ల విలువ చేసే భూమి కొనుగోలు ప్రక్రియలో రూ.50 లక్షలు తక్కువగా ఉండటంతో మధ్యవర్తి ద్వారా సంప్రదించగా, 15 రోజులపాటు తిప్పించి చివరికి భూమి నచ్చలేదు అని చెప్పి, తప్పుకున్నారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు మధ్యవర్తులకు, డబ్బులు ఇచ్చే వ్యక్తులు కలిసి వృధాగా ఖర్చులు చేయించారని, ఇప్పుడు అదే భూమిని తక్కువ ధరకు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధితులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇలానే జిల్లా కేంద్రాల్లో కొందరు వ్యక్తులు అధిక మొత్తంలో వడ్డీలకు డబ్బులు నడుపుతూ భూములను సెక్యూరిటీ కోసం రిజిస్ట్రేషన్ సైతం చేయించుకుంటున్నారని, తిరిగి చెల్లించే క్రమంలో సమయానికి డబ్బులు అందక, ఆత్మహత్య శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంగా వడ్డీ వ్యాపారం నిర్వహించాలంటే లైసెన్స్ తప్పనిసరి అయినప్పటికీ, ఇక్కడ అలాంటి నియమాలు పట్టించుకోకుండా నేనే చట్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. బయట మార్కెట్తో పోలిస్తే అధిక వడ్డీలు వసూలు చేస్తూ, ఆలస్యమైతే వేధింపులకు దిగుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఎవరూ ఏమీ చేయలేరు అనే ధోరణితో బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దాదాపు ఈ వ్యవహారం కొన్ని నెలలుగా జిల్లాలో సాగుతున్న, ఉన్నతాధికారులు మౌనంగా ఉండడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఇలాంటి ఘటనలపై తక్షణమే దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. సామాన్యుడికి అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్ను ఆశ్రయిస్తాడు. కానీ ఇక్కడ పోలీసులపైనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఇటువంటి అక్రమ వడ్డీ దందాలను అరికట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

**ఓ బాధితుడు :**

నేను నా సొంత వెంచర్లో ప్లాట్లు చేసి అమ్మకానికి పెట్టాను. అవసరంతో తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకోవాలనగా, ఓ ఏజెంట్ ద్వారా కానిస్టేబుళ్లను పరిచయం చేశారు. మూడు రూపాయల వడ్డీ, 6!! కమిషన్ అంటూ రూ.40 లక్షల విలువైన 300 గజాల ప్లాట్పై రూ.10 లక్షలు ఇస్తామని చెప్పారు. ప్లాట్ చూసి ఒప్పుకున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ తర్వాత డబ్బులు ఇస్తామని చెప్పి చివరికి 'పార్ట్నర్కు నచ్చలేదు' అంటూ వెనక్కి తగ్గారు. వారి మాట నమ్మి ఇతరులకు ఇచ్చిన మాట కూడా పోయింది.తీవ్రంగా మోసపోయాను.

**మరొక బాధితుడు :**

నా వ్యక్తిగత అవసరాల కోసం ఎస్పీ ఆఫీస్ సమీపంలోని సుమారు రూ.2 కోట్ల విలువైన పొలాన్ని తాకట్టు పెట్టి రూ.50 లక్షలు అప్పు తీసుకోవాలనుకున్నాను. ఈ క్రమంలో ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక పోలీసు ఉద్యోగి, అర్వపల్లిలో విధులు నిర్వహిస్తున్న మరొక కానిస్టేబుల్ను సంప్రదించగా, మూడు రూపాయల వడ్డీతో రిజిస్ట్రేషన్ ఖర్చులు భరిస్తే డబ్బు ఇస్తామని నమ్మించారు. గత 15 రోజులుగా తిప్పిస్తూ చివరికి మాట మార్చారు. నా అవసరాన్ని ఆసరాగా చేసుకుని పొలాన్ని తక్కువ ధరకు కాజేయాలని ప్రయత్నిస్తున్నారు.వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఈ విషయంపై జిల్లా ఎస్పీ కె. నరసింహను వివరణ కోరగా, జిల్లాలో అప్పుల పేరుతో అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డీ వ్యాపారం నిర్వహించేందుకు నిర్దిష్ట నిబంధనలు ఉన్నాయని, వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## జనాభా స్వీయ గణన ప్రారంభం

ఆయా మండలాలలో వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతరులు కూడా స్వీయ గణన లో పాల్గొన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు స్వీయ గణనకు సంబంధించి సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఆయా మండలాల్లో అధికారులు విస్తృతంగా జనాభా స్వీయ గణనపై ప్రచారం నిర్వహించారు. దీంతో మొదటి విడత స్వీయ గణన ప్రారంభించడంతో ఇక జనాభా లెక్కలు ఆరంభమయ్యాయి. ప్రజలే తమ ఫోన్లు, కంప్యూటర్ల ద్వారా వివరాలను నమోదు చేసుకునే అవకాశం కలిగింది. ఈ క్రమంలో జన గణనకు సమయం ఆదా అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావించి రెండు విడతల్లో జన గణన చేయాలని ఆదేశించింది. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కొనసాగుతుంది. నల్లగొండ జిల్లాలో ఐదు లక్షల మూడువేల గృహాలు ఉన్నాయి. 3729 హౌసింగ్ బ్లాక్ లను 479 సర్కిల్స్ ను ఏర్పాటు చేశారు. 3179 ఘనకులను, 531మంది సూపర్వైజర్లను 41 మంది చార్జి అధికారులను నియమించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా డిజిటల్ విధానంలో జన గణన జరుగుతుంది. జన గణనకు సంబంధించి ఎన్యుమరేటర్లకు శిక్షణ నాలుగు విడతల్లో ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు రెండు విడుతల శిక్షణ పూర్తి చేశారు. ఈనెల 27 నుంచి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నారు. స్వీయ గణనకు సంబంధించి వివరాలను ప్రజలు 15 నుంచి 20 నిమిషాల్లో నమోదు చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీల పరిధిలో స్వీయ గణనపై విస్తృత ప్రచారం చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 316 రెవెన్యూ గ్రామాలకు 23 ఛార్జీలుగా విభజించారు. జిల్లాలో 1748 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ గుర్తించారు. ఇందుకుగాను 1318 ఎన్యుమరేటర్లు లను నియమించారు. 143 మంది రిజర్వు ఎన్యుమరేటర్స్ ఉన్నారు. పర్యవేక్షణ నిమిత్తం 224 మంది సూపర్వైజర్లతో పాటు 33 మంది రిజర్వ్ సూపర్వైజర్ లను నియమించారు. శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. మొదటి దశలో 519 మంది రెండో దశలో 516 మందికి శిక్షణ ఇచ్చారు. మూడో విడత ఏప్రిల్ 27 నుంచి 29 వరకు 472 మందికి నాలుగో విడత మే 2 నుంచి 5 వరకు 211 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లావ్యాప్తంగా 1718 మంది సిబ్బంది శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో కూడా రెండు విడతల్లో సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు. ఇక మూడవ, నాలుగవ విడత శిక్షణ నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 2011లో జనాభా లెక్కలను నిర్వహించారు. పది సంవత్సరాలకోసారి నిర్వహిస్తున్న జనాభా లెక్కలను తిరిగి 2021 లో నిర్వహించాల్సి ఉండగా కరోనా కారణంగా నిలిపివేశారు. ఈ క్రమంలో 2027లో జనాభా లెక్కలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మ్యానువల్ పద్ధతిలో జనాభా లెక్కలు చేపట్టగా ఈసారి ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడంతో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను చేపడుతున్నారు. ప్రతి ఉద్యోగి తమకు తెలిసిన వారికి స్వీయ గణనపై అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. మొబైల్లో లొకేషన్ ఆన్ చేసి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాలి. సబ్మిట్ చేసిన తర్వాత ఏ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఐడి వస్తుంది. దానిని స్క్రీన్ షాట్ లేదా నోట్ చేసుకొని భద్రపరుచుకోవాలి. మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారు. స్వీయ గణన నమోదులో పొరపాట్లు ఉంటే ఘనంగా అధికారికి తెలియజేస్తే సరి చేస్తారు. స్వీయ గణన ద్వారా ఎవరి వివరాలను వారే నమోదు చేసుకోవచ్చు. 33 రకాల ప్రశ్నలలో భాగంగా ఇంటి యజమాని పేరు మొదలుకొని భోజనం ఏం తీసుకుంటారు, వివిధ రకాల తాగునీరు, విద్యుత్ వినియోగం, డ్రైనేజీ, గ్యాస్ పొయ్యి వాడుతున్నారా లేదా కట్టెల పొయ్యి, ఏ వాహనాలు వాడుతున్నారు తదితర పూర్తి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. స్వీయ గణన కు సంబంధించి వివరాల నమోదుకు వెబ్సైట్ ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పనిచేస్తుంది. సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 ను సంప్రదించవచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ లైన్ నెంబర్ పనిచేస్తుంది.

ఇంగ్లీషు, హిందీ తో పాటు 14 ప్రాంతీయ భాషల్లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ స్వయంగా స్వీయ గణన ప్రక్రియ పూర్తి చేశారు. ప్రజలంతా స్వీయ గణన చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొని పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. నమోదుకు సంబంధించి ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. తప్పుడు లొకేషన్ సమాచారము ఇవ్వవద్దన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు స్వీయ జనగణలో పాల్గొన్నారు. వివరాలను నమోదు చేసుకున్నారు. మే 11 నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతారు.

స్వీయ గణనలో ఇచ్చిన వివరాలను పరిశీలించి ఆమోదిస్తారు. స్వీయ గణన చేసుకోకపోతే అప్పటికప్పుడు నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుంది. అసలైన జనగణన రెండో దశలోనే ఎన్యుమరేటర్లు

ప్రతి నిర్మాణాన్ని రెండోసారి సందర్శించి వ్యక్తుల వారీగా పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ 2027 ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 28 మధ్య కొనసాగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అంతా జన గణన లో నిమగ్నమయ్యారు.

## వాసవి మాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### మొదటి పేజీ తరువాయి..

సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లోని రామకోటి స్థూప దేవాలయం మరియు గాంధీ పార్క్లో ఘనంగా నిర్వహించిన వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుపుకుంటున్న తొలి వాసవి మాత జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించడం విశేషమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాసర, కాళేశ్వరం దేవాలయాలు మరియు గోదావరి పుష్కరాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, రామకోటి దేవాలయానికి 20 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, ధ్వజస్తంభం, మార్కెట్ యార్డ్ స్థలం 120 గజాలు మరియు దేవాలయ అభివృద్ధికి మరో 120 గజాలు అందజేసినట్లు చెప్పారు. గుడి ఎదుట పండ్ల మార్కెట్ ఏర్పాటు చేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్నానని వివరించారు.పట్టణంలో రామాలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వచ్చే సంవత్సరం ఉత్తర ద్వార దర్శనం వరకు పూర్తి చేస్తామని తెలిపారు. గాంధీ పార్క్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ పార్క్లోని భవనాన్ని పునర్నిర్మించేందుకు పూర్తి సహకారం అందిస్తామని, ప్రస్తుతం బాట లేని సమస్యను పరిష్కరించి, డీఎంహెచ్ఓ కార్యాలయం మారిన వెంటనే రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా రామాలయం, ఆంజనేయస్వామి ఆలయం, బ్రహ్మంగారి గుట్టలోని శివాలయ అభివృద్ధి పనులను రూ.100 కోట్లతో రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు.ప్రకాశం బజార్ వ్యాపారుల అభివృద్ధి కోసం ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని సమయాల్లో ప్రజలకు అండగా ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. భక్తి, సేవ, అభివృద్ధి అనే మూడు అంశాలలో పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,తహసిల్దార్ పరుశురాం ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగొనిరమేష్,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,మాజీ జెడ్పిసి వంగూరు లక్ష్మయ్య, కార్పొరేటర్లు కవిత ,పెరిక స్వాతి, ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు నాంపల్లి భాగ్య, నరసింహ, యమ మురళి, దైవాదినం,ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నల్గొండలో వ్యభిచార గుట్టు రట్టు

### మొదటి పేజీ తరువాయి..

తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్రెడ్డి వెంకటరెడ్డి, లక్కమోరపు నవ్య గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బు అవసరం ఉన్న యువతులు, వివాహితలతో పరిచయం పెంచుకుని వారిని అద్దె ఇంటికి పిలిపించేవారు. వారి ఫోటోలను వాట్సాప్ ద్వారా కస్టమర్లకు పంపించి, రేటు కుదిరిన తర్వాత అదే ఇంట్లో వ్యభిచారం నిర్వహించేవారని తెలిపారు.అలా ఇద్దరు యువతులు, ఇద్దరు విటులతో వ్యభిచారం నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.ఈ కేసులో గుండ్రెడ్డి వెంకటరెడ్డి, లక్కమోరపు నవ్యతో పాటు ఉదయ్, శివకృష్ణ లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. బాధిత యువతులను కౌన్సిలింగ్ కోసం సఖి సెంటర్కు పంపించారు.

## నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

ఉన్న జి. చెన్నారం, ఎస్.ఎల్.బి. సి మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా లల్లాయిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలను, తాలు, తరుగు, తేమ, తూకం, తూకం వేస్తే యంత్రాలు, రిజిస్టర్లు, అక్కడ ఏర్పాటు చేసిన టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులతో పాటు, రైతులతో కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తాలు, తరుగు వంటివి లేకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో ధాన్యం వస్తే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. నాణ్యత ఉన్నవి, లేనివి రెండు కలిపి మిల్లులకు పంపించవద్దని, వేరువేరుగా పంపించాలని సూచించారు. అలాగే ధాన్యం సేకరణలో మిల్లులకు పంపించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# నల్గొండలో వ్యభిచార గుట్టు రట్టు

## – నలుగురు అరెస్ట్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు

### సిఐ రాఘవరావు వెల్లడి



నల్గొండ టౌన్ ఏప్రిల్ 26, ప్రభాత వార్త: నల్గొండ పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ రోడ్, శ్రీనగర్ కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారనే పక్క సమాచారం శనివారం పోలీసులకు అందింది. ఈ మేరకు సీఐ రాఘవరావు, ఎస్సై సైదులు మరియు వారి సిబ్బంది దాడి నిర్వహించారు. దాడిలో ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్రెడ్డి వెంకటరెడ్డి, లక్కమోరపు నవ్య గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బు అవసరం ఉన్న యువతులు, వివాహితలతో పరిచయం పెంచుకుని వారిని అద్దె ఇంటికి పిలిపించేవారు. వారి ఫోటోలను వాట్సాప్ ద్వారా కస్టమర్లకు పంపించి, రేటు కుదిరిన తర్వాత అదే ఇంట్లో వ్యభిచారం నిర్వహించేవారని తెలిపారు. అలా ఇద్దరు యువతులు, ఇద్దరు విటులతో వ్యభిచారం నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో గుండ్రెడ్డి వెంకటరెడ్డి, లక్కమోరపు నవ్యతో పాటు ఉదయ్, శివకృష్ణ లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. బాధిత యువతులను కౌన్సిలింగ్ కోసం సఖి సెంటర్‌కు పంపించారు.




# ఆర్టీసీ బస్ డ్రైవర్ రామ్ కుమార్‌పై దాడి

## ఆర్టీసీబస్ డ్రైవర్ రామ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### రూరల్ ఎస్సై దొంగరి సైదబాబు వెల్లడి



**నల్గొండ రూరల్ ఏప్రిల్ 26, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆర్జాలబావి గ్రామ బస్టాప్ వద్ద ఆదివారం ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామ్ కుమార్ పై దాడి చేసిన సంఘటన చోటుచేసుకుందని నల్గొండ రూరల్ ఎస్సై దొంగరి సైదబాబు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ రోడ్ లోని ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆర్జాలబావి ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఆగిన ఆర్టీసీ బస్ లో ఉన్న బస్ డ్రైవర్ తాళ్ల రాంకుమార్ పై తుపాకుల వెంకటేశం తండ్రి నరసింహ, గ్రామం ఎం ఎడవెల్లి, నార్కట్పల్లి మండలం కు చెందిన వ్యక్తి బైక్ పై వచ్చి మధ్యలో బస్ ఆపలేదని బస్ డ్రైవర్ రామ్ కుమార్ పై దాడి చేసి కొట్టి, అసభ్య పదజాలంతో దూషించడం జరిగింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని నల్గొండ రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన విప్, ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని అంబటివాగునకు చెందిన యర్కల వెంకటేశ్వర్లుగౌడ్ అండాలు దంపతుల కుమారుడు యర్కల ఉపేందర్ గౌడ్ మోనిక ల వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

## భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజా కార్యక్రమాలు





**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 26** ఆర్యవైశ్యుల కులదేవత శాంతి అహింస ప్రేమ వంటి గుణాలకు ప్రతీక అయినటువంటి శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా, ఆదివారం నార్కెట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని అమ్మల కోవెల దేవాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. సర్పంచ్ భరత్ కుమార్, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆర్యవైశ్య మహాసభ, మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, భక్తి పరవశంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకల్లో వైశ్య సోదరులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గేదెల కోసం వెళ్లి చెరువులో పడి యువకుడి మృతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.



మేతకు వెళ్లిన గేదె ల కొరకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి ప్రభాకర్(30) శనివారం సాయంత్రం మేతకు వెళ్లిన తమ గేదెలను వెతుక్కుంటూ గ్రామ శివారులో గల చెరువు వద్దకు వెళ్లి గేదెలను చూసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో గల లోతైన ప్రదేశం లో పడిపోయాడు. రాత్రి అయినప్పటికీ అతను ఇల్లుచేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం, బంధువుల ఇళ్లల్లో విచారించినప్పటికీ అతని జాడ కనపడకపోవడంతో అతని సమాచారం కొరకు పాల్గొని వాకబ్ చేసిన కుటుంబ సభ్యులు మృతుడు చెరువు వద్ద సాయంత్రం కనిపించిన విషయాన్ని తెలిసిన వ్యక్తి ఇచ్చిన సమాచారంతో రాత్రి అంతా గాలించినప్పటికీ సమాచారం దొరకలేదు. ఆదివారం ఉదయం స్థానిక సర్పంచ్ భర్త సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. అవివాహితుడైన మృతుడి తల్లి బొలిశెట్టి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం మిర్యాలగూడ ప్రాంత ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై 2 అమరవరపు సైదులు తెలిపారు.

# కట్టంగూరులో ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు

కట్టంగూర్ ఏప్రిల్ 26, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయంలో వాసవి కన్యక పరమేశ్వరి మాత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అహింస, ధర్మం, త్యాగం వంటి గొప్ప విలువలను సమాజానికి చాటిచెప్పిన వాసవీ మాత ఆశయాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.

# హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 26**



నార్కెట్పల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళన కమిటీ ఎన్నికలు నిర్వహించ బడినవి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా పుల్లెంల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సురిగి నాగరాజు, కోశాధికారిగా జెనిగా కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మే 2వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు నార్కెట్పల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు పుల్లెంల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కెట్పల్లి మండల కేంద్రంలోని హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జీవనాధారం కోల్పోయిన కాపరులు..

## కుక్కల దాడిలో గొర్రెల మృతి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త):** ఆదివారం మండలంలోని కొమ్మాల గ్రామ పరిధిలో కుక్కల దాడి ఘోర విషాదానికి దారి తీసింది. గ్రామానికి చెందిన బడుగుల అవిలయ్య, కుంటిగొర్ల చిన్న లింగయ్యలకు చెందిన 7 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపివేయడంతో వారి జీవనాధారం ఒక్కసారిగా దెబ్బతింది. ఈ ఘటనతో సుమారు రూ.70 వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాలను పోషించడానికి ఆధారమైన గొర్రెలు మృతి చెందడంతో తీవ్ర నిరాశలో మునిగిపోయామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 26** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామపంచాయతీ పరిధిలో అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి భక్తిశ్రద్ధలతో పూజించారు. శాంతి ప్రేమ అహింస అనే మార్గాలను చూపిన అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరు కున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. ఈ వేడుకల్లో వార్డ్ సభ్యులు వంటేపాక శిరీష శివ, పిట్టల నాగయ్య, వైశ్య సోదరులు, రంగా శ్రవణ్ , మల్గ శంకర్, వనం మోహన్ బాబు, బోడ నర్సింహా, కమ్మంపాటి సైదులు, ఇతర భక్తులు పాల్గొని అమ్మవారిని పూజించారు.

# మహనీయుల ఆశయాలు ఆదర్శం కావాలి

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ**

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

:మండలంలోని సిరిపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆవిష్కరించారు. జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి ధనుంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిగా జ్యోతి బా పూలే, సావిత్రి బాయి పూలే ఇద్దరు బ్రిటీష్ పాలనలో చదువుకొని ఆ ఫలాలు బలహీన వర్గాలకు అందించిన మహనీయులు అని వారిని ఆదర్శంగా తీసుకొని దేశంలో, ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదివి స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రచించి రిజర్వేషన్ ఫలాలను అందించడం ద్వారానే విద్యా, ఉద్యోగ పరంగా, ఆర్థిక పరంగా సామాజికంగా దేశంలో దళితులు, గిరిజనులు అభివృద్ధి సాధించారని తెలిపారు. దేశ



స్వతంత్ర ఉద్యమంలో గాంధీ, అంబేద్కర్ ,అతిపిన్న వయసులో పాల్గొన్న మహనీయుడు బాబు జగజీవన్ రామ్ అని అన్నారు. ప్రతి దళిత ఉద్యోగస్తుడు ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలకు విద్యకు అయ్యే ఖర్చులంతా భరించాలని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల పెన్షన్ల కోసం పోరాడి సాధించి గుండె జబ్బుల పిల్లల కోసం పోరాడి దేశంలో ఎక్కడలేని ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కుతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి రేషన్ బియ్యం కోటాను పెంచడం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దళితులు క్రైస్తవ మతంలోకి పోతే రిజర్వేషన్ ఫలాలు చెల్లవని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. గుడిలోకి బడిలోకి రానివ్వని బ్రాహ్మణిజాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగం అందరికీ సమన్యాయం వర్తింపజేయాలని పేర్కొన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం తాహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎస్సై అజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, గ్రామ కార్యదర్శి సతీష్, అంగన్వాడి టీచర్ కొత్తపల్లి శైలజ, ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ,ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మెలుగూరి సైదులు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, పాతకోట్ల నాగరాజు, పాతకోట్ల ప్రకాష్ , బచ్చలకూరి వెంకన్న, పందింటి నవీన్ , కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, మాతంగి కళ్యాణ్ , సిరిపురం గ్రామ జై భీమ్ యూత్ ఎమ్మార్పీఎస్ సభ్యులు కొత్తపల్లి లింగయ్య, విష్ణు, నాగరాజు, మహేష్, వెంకన్న, రమేష్, సురేందర్, సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం



**చిలుకూరు, ఏప్రిల్ 26, ప్రభాత వార్త :**

ఉచిత వైద్య సేవలు అభినందనీయమని స్థానిక సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్యలు అన్నారు, మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో శ్రీ నారాయణ ఆస్పటల్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా గ్యాస్ట్రో వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్యాస్/ ఎసిడిటీ, అజీర్ణం, కడుపునొప్పి, అల్సర్, మలబద్ధకం, విరోచనాలు లివర్ సమస్య, పైల్స్, మూత్రంలో మంట వివిధ సమస్యలపై రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కొల్లు కార్తీక్, కొల్లు లక్ష్మీనారాయణ, కోళ్ల సత్యనారాయణ, సైదిరెడ్డి బెల్లంకొండ సైదులు, వార్డు సభ్యులు నూక పొంగు సతీష్, పుల్లారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానం

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం గ్రామంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలు, కోలాట పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు మాజీ ఎంపీపీ కాసాని విమల కుమారి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పసుపులేటి జనార్దన్, జంపాల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

:మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు. దాతల సహకారంతో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లు నరసింహారావు, పోటు ప్రసాద్, ఎర్నేని కృష్ణయ్య, శరత్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సంపతి లక్ష్మీనారాయణ, లావూరి శ్రీనివాస్, బరిగెల శ్రీకాంత్, గండమళ్ళ వెంకన్న, లావూరి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి వేడుకలు



**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాత వార్త:**

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి మాతకు పాలాభిషేకం చేశారు. ఒడి బియ్యం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను కన్నుల విందుగా తిలకించి వాసవి మాత కృపకు పాత్రులయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, కొండా వెంకన్న, చెన్నూరు వెంకటేశ్వర్లు, వందనపు సూర్య ప్రకాశరావు, వందనపు మోహన్ రావు, వందనపు దయాకర్, అప్పారావు, మహేష్, చంద్రమోహన్, దుర్గారావు, ఉపేందర్, మహిళలు పాల్గొన్నారు.

## కూలిన మేజర్ కాల్వ గోడ

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రామాపురం వద్ద కొమరబండ మేజర్ 1 ఎల్ కాల్వ నీటి వద్ద నిర్మించిన సైడ్ వాల్ కాంక్రీట్ కూడా కూలిపోవడంతో నీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతుంది. 20 సంవత్సరాల క్రితం నిర్మించిన సైడ్ వాల్ కూలిపోయింది. మేజర్ కాలువ నీరు సక్రమంగా సరఫరా కాక రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సాగర్ ఎడమ కాలువ నీరు నిలిపి వేసినందున అధికారులు వెంటనే స్పందించి గోడ నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభించేనాటికి గోడ నిర్మాణం చేస్తే సక్రమంగా నీరు సరఫరా అవుతుందని రైతులు అంటున్నారు. సంబంధిత అధికారులు కూలిన గోడను పరిశీలించి నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.




## ఆలయాలకు విరాళం



**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

:మండలంలో సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ, మారెమ్మ తల్లి, పోతురాజు ఆలయాల పునః నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీనివాసుశైలజ దంపతులు కూతురు ప్రసన్న చేతుల మీదుగా రూ.5000 వేలు విరాళం అందజేశారు. మరికొందరు ఆలయాల పునః నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందించారు. ఆలయాల పునః నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న ఆలయాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, అమ్మవార్లను పునః ప్రతిష్ఠ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘన సన్మానం నడిగూడెం,



**ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మైసూరు దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పతకం సాధించిన నడిగూడెం కు చెందిన బొడ్డ మాధవి నీ స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాదుగుల శ్రీనివాస్ ,వెంకట్ రెడ్డి, రేపాలయాదగిరి ,ఎస్పి చారి, మాచవరం సురేష్, సరిత, కవిత , సేవిత, కృష్ణకుమారి పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. జగ్గయ్యపేట కు చెందిన అప్పన్న వెంకట పిచ్చయ్య, స్వరూప దంపతులు ఆదివారం రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కొండా వెంకట సత్యనారాయణ, వందనపు దయాకర్, వందనపు సూర్య ప్రకాష్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, బుస మహేష్, గజ్జి అప్పారావు, వందనపు మోహన్ రావు, బోనగిరి ఉపేందర్, చెన్నూరు లోకేశ్వరరావు, వందనపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.**

జన గణన 2027 స్వీయ నమోదు కార్యక్రమాన్ని నిర్దిష్ట అంతర్జాలంలో నమోదు చేసుకొని ఎస్ ఇ ఐ డి ని తప్పనిసరిగా భద్రపరుచుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. ఆదివారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 26 నుండి మే 10 వరకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉన్న నిర్దిష్ట అంతర్జాలంలో ప్రతి కుటుంబం తన వివరాలను స్వయంగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చని దీనివల్ల జన గణన ఎన్యుమరేటర్ల పని సులభం కావడంతో పాటు జనగణన ప్రక్రియ వేగవంతంగా పూర్తి అవుతున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఒకే కుటుంబం ఒకే మొబైల్ నెంబర్ ని వినియోగించాలని, స్వీయ గణన నమోదు అనంతరం నమోదు అంశాలను పూర్తిగా పరిశీలించి తుది సమర్పణ కొట్టాలన్నారు. ఆ తర్వాత ఎలాంటి మార్పులు, చేర్పులకు అవకాశం లేనందున ఐచ్ఛి కాలు డిజిటల్ రూపంలో ఉంటాయ ని జాగ్రత్తగా స్వీయ నమోదు ప్రక్రియ మార్గదర్శకాల మేరకే వ్యవహరించాలన్నారు. జియో ట్యాగి ం గ్ విధానంలో నివాసితులు మ్యాప్ లో తమ ఇంటి స్థానాన్ని గుర్తుంచుకోవచ్చన్నారు.

## నేటి నుండి జనగణన స్వీయ నమోదు ప్రక్రియ

**త్రిపురారం,ఏప్రిల్ 25. ప్రభాతవార్త:.**

జనగణన 2027లో భాగంగా ప్రతి కుటుంబం స్వయం గా ఈ నెల 26నుండి మే 10వరకు నిర్థిష్ట ఆన్ లైన్ లో నిర్ధారిత స్వీయ నమోదు చేసుకోవాలని ఎం పి డి ఓ కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు.

## స్వీయ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.**

జన గణన 2027 స్వీయ నమోదు కార్యక్రమాన్ని నిర్దిష్ట అంతర్జాలంలో నమోదు చేసుకొని ఎస్ ఇ ఐ డి ని తప్పనిసరిగా భద్రపరుచుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. ఆదివారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 26 నుండి మే 10 వరకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉన్న నిర్దిష్ట అంతర్జాలంలో ప్రతి కుటుంబం తన వివరాలను స్వయంగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చని దీనివల్ల జన గణన ఎన్యుమరేటర్ల పని సులభం కావడంతో పాటు జనగణన ప్రక్రియ వేగవంతంగా పూర్తి అవుతున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఒకే కుటుంబం ఒకే మొబైల్ నెంబర్ ని వినియోగించాలని, స్వీయ గణన నమోదు అనంతరం నమోదు అంశాలను పూర్తిగా పరిశీలించి తుది సమర్పణ కొట్టాలన్నారు. ఆ తర్వాత ఎలాంటి మార్పులు, చేర్పులకు అవకాశం లేనందున ఐచ్ఛి కాలు డిజిటల్ రూపంలో ఉంటాయ ని జాగ్రత్తగా స్వీయ నమోదు ప్రక్రియ మార్గదర్శకాల మేరకే వ్యవహరించాలన్నారు. జియో ట్యాగి ం గ్ విధానంలో నివాసితులు మ్యాప్ లో తమ ఇంటి స్థానాన్ని గుర్తుంచుకోవచ్చన్నారు

## చిన్నారుల ఖాతాలో మరో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

**పెద్దవూర ఏప్రిల్ 26 ప్రభాత వార్త**



హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ అటెండ్ లార్జెస్ట్ కరాటే డిస్ప్లే నందు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో పాతనబోయిన సుదీక్ష , పాతనబోయిన విహాస్ భాగస్వామ్యులు అయ్యారు . ఇట్టి గిన్నిస్ రికార్డు నందు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు , కర్ణాటక , కేరళ , మహారాష్ట్ర కు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు . ఈసందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ ఇట్టి గిన్నిస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని , ఇది తమ రెండవ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అని భవిష్యత్తులో మరింత కఠోర శ్రమతో మరెన్నో రికార్డులను నమోదు చేయడానికి కృషి చేస్తామన్నారు. చిన్ననాటి నుండే శిక్షణ ఇప్పించి నిరంతరం తమవెంట ఉండి నడిపిస్తున్న తల్లితండ్రులకు , శిక్షణలో మెళకువలు నేర్పించి మంచి మంచి అవకాశాలు ఏర్పాటు చేసిన కోచ్ మహేష్ నాయక్ ధన్యవాదాలు తెలియచేశారు

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతినీ హాలియా రామాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజ ఆర్యవైశ్య మహిళలు మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు ఘనంగా చేశారు. అనంతరం సాగర్ రోడ్డు చీదల్ల లింగయ్య షాపు ముందు అనుముల ఆర్యవైశ్య సంఘం, అనుముల యువజన ఆర్యవైశ్య సంఘం, హాలియా ఆర్యవైశ్య సంఘం, హాలియా యువజన ఆర్యవైశ్య సంఘం, హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ సంఘం, హాలియా వనిత వాసవి క్లబ్ సంఘం అధ్యక్షులు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పొట్టుముత్తు వెంకన్న చల్లటి మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా ఐదవ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కర్ణ సాగర్, అనుముల మండల అధ్యక్షుడు పోలా సైదులు, అనుముల యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న, హలియ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, హాలియా పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు సతీష్, హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస శేఖర్, హాలియా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గందే మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండూరు శోభన్ బాబు, చీదళ్ల శ్రీకాంత్ వాసవి క్లబ్ ఆర్ఎస్ కుక్కడపు ఝాన్సీ లక్షి ్మ , ఆర్యవైశ్య సంఘం నాయకులు, అనుముల మండల ఆర్యవైశ్య సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు, వాసవి, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు



**పెద్దవూర ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వాసవి మాత జయంతి కార్యక్రమం పెద్దవూర మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలోఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది రవికుమార్, రామస్వామి, ఆంజనేయులు, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హాలియా ప్రభాతవార్త ఏప్రిల్ 25:**



1993 94 విద్యా సంవత్సరంలో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 32 సంవత్సరాల వారి బాల్య జీవితాన్ని గుర్తు తెచ్చుకునే విధంగా పాఠశాలలో నిర్వహించిన ప్రార్థనా సమయానికి హాజరై మార్చ్ ఫాస్ట్ ద్వారా తరగతి గదిలోకి వెళ్లి చిన్ననాటి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి అల్లరిని గుర్తు చేసుకొని, ఇప్పటి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఆనాటి ఆటలను మళ్ళీ ఆడి మధురస్మృతులను గుర్తు తెచ్చుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, గొప్పగా సన్మానించి, గురువులపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. నాటి విద్యార్థులను నేటి పౌరులుగా చూసి గురువులందరూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. తమ మధ్య లేని గురువులను, సహ విద్యార్థులను గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. తాము చదువుకున్న పాఠశాలకు 12 వేల రూపాయలతో బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఆనాటి ప్రధానోపాధ్యాయులు జవ్వాజి వెంకటేశం, నారాయణరెడ్డి,నరసింహారావు, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రావు, వెంకట రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, పూర్వ విద్యార్థులు వేణుగోపాల్ రెడ్డి, వర్ర రామాంజి రెడ్డి, బందిలి చిన్న సైదులు, మహమ్మద్ షర్ఫుద్దీన్, రావుల సత్యం, షేక్ జలీల్, కృష్ణ, పుట్ట చెన్నారావు, షేక్ నసీరుద్దీన్, శేఖర్ రాజు, శుభాంజీ రావు, శ్రీనివాసచారి, నల్లగొండ ఏడుకొండలు,రాపోలు యాదయ్య, అబ్దుల్లా, మహేష్, రత్నం, రమణ, పాండు, రవి, సూరిబాబు, వెంకటేశ్వర్లు, వెంకన్న, శ్రీరాములు, రాము, వెంకటయ్య, నాగోజి, నరసింహ, యాదగిరి, బలరాం నాయక్, గౌస్, జనార్ధన్, శ్రీనివాస రెడ్డి, రాజలింగం, రాజశేఖర్, రామచంద్రయ్య, వరలక్షి ్మ, శ్రీదేవి, ఫర్జానాసుల్తానా, సంధ్య, సైదమ్మ, లక్షి ్మ, లీలావతి, మధుశ్రీ, భారతి, శాంతి, పద్మ, అనురాధ, తదితరులు

## ఘనంగా మారెమ్మ తల్లి జాతర మహోత్సవ వేడుకలు

**త్రిపురారం, ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.**



మండలంలోని రాగడప గ్రామ శివారులో వేంచేసి ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మారెమ్మ తల్లి వార్షిక జాతర వేడుక మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ గా సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ పూజారులైన ధనావత్ నామానాయక్,పానుగో తు గార్య నాయక్ లు ఆలయ సంప్రదాయం ప్రకారం సుప్రభాతసేవ తో ప్రారంభమైన జా తర వేడుక మహోత్సవాలు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండపారాధన,అమ్మవారి అవహనం, సహస్రనామ కుంకుమార్చన, దేవీ, రుద్ర నవగ్రహ హోమాలతో పాటు పూర్ణాహుతి కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు దామరచర్ల, తిరుమలగిరి సాగర్, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ తదితర మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జాతర సందర్భంగా ఆలయం పరిసరాలతో పాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచులు సఫియా బే గం, నాయకులు ధ న్ సింగ్ నాయక్, పొదిల శ్రీనివాస్, పాండు నాయక్ సాంబశివరావు, బొల్లం వెంకటేశ్వర్లు, పెద్దలు యాదవ్, పోషబోయిన సైదులు యాదవ్, రేవూరి కోటయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, కాంతారావు, అనిల్, జితేందర్ రెడ్డి, రవి నాయక్ తదితరులున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెద్దవూర, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**




నల్లగొండ జిల్లా పెద్దవూర లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదివిన 2004 2005బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు చాలా ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని తమ అనుభూతులను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు అబ్దుల్ బాషీద్. నరుద్దీన్. రాధా కిషన్. శ్రీనివాస్ సార్. రేణుక మేడం. యాదయ్య. రమేష్ నాగరాజు సైదయ్య ఏడుకొండలు శేఖర్ వెంకటేశ్వర రెడ్డి అజీమ్, పూర్వ విద్యార్థులుశ్రీను. సిరియాల. లింగయ్య, వెంకటేష్ అనంత చారి. నాగార్జున చారి., రాంబాబు, . లాలయ్య, . వెంకన్న. భీమార్జున్ రెడ్డి,. వెంకన్న, ఎ్రస్ ఏడుకొండలు, ఐ రవి, సిహెచ్ యాదగిరి, కే మోహన్, ఎం సత్యనారాయణ, పరమేశ్వర్ రెడ్డి, రజిత, చిట్టెమ్మ, స్వాతి, మాధవి, రాధ, పద్మ, పరమేశ్వరి తదితరులున్నారు

# కాంగ్రెస్ పార్టీలోకి మారమని ఒత్తిడి - మారకపోతే అవినీతి ఆరోపణలు

**మునుగోడు,ఏప్రిల్26,ప్రభాతవార్త:**

అధికారాన్ని,అధికారులను అడ్డుపెట్టుకుని ఒక బీసీ మహిళా సర్పంచ్‌పైన,ఆమె భర్తనైన తనపై వ్యక్తిగతంగా జరుగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పలివెల మాజి సర్పంచ్ గజ్జల బాలరాజు ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారమని ఒత్తిడి చేస్తూ,మారకపోతే అవినీతి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ వ్యవస్థలో ఏ పని చేయాలన్నా పాలకవర్గం తీర్మానం తప్పనిసరి కాగా,సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఉండేదని,గ్రామ కార్యదర్శి పనులను పర్యవేక్షి ంచి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వడం,అలాగే ఏఈ,డిఈ, క్వాలిటీ కంట్రోల్ టీమ్ పర్యవేక్షణలోనే బిల్లులు విడుదల కావడం వంటి వ్యవస్థలు పారదర్శకతకు దోహదం చేశాయని అన్నారు.ఇలాంటి స్పష్టమైన విధానాలు



ఉన్నప్పటికీ,ఏ గ్రామపంచాయతీ లోనైనా అవకతవకలు జరిగాయని ఆరోపించాలంటే ముందుగా సంబంధిత పాలకవర్గం,అధికారులపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిర్ధారించడం అవసరమని,కానీ పలివెల గ్రామంలోఅలాంటి నిర్ధారణ లేకుండానే, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఒక బీసీ మహిళా సర్పంచ్‌ను లక్ష ్యంగా చేసుకుని వార్తలు ప్రచారం చేయడం,ఆమెను ఆమె కుటుంబాన్ని కించపరచడంజరిగిందని ఆరోపించారు. ఎవరిపైనైనా ఆరోపణలు చేయాలంటే అవి ఆధారాలతో అధికారులముందు ఉంచాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రతిరోజూ పత్రికల్లో ప్రచారం చేస్తూ వ్యక్తులను కించపరచడం సమాజానికి మంచిది కాదని హితవు పలికారు.తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాగా,వ్యక్తిగతంగా తీర్పులు ఇవ్వడం,ఒత్తిళ్లు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. సమాజంలో న్యాయం,పారదర్శకత నిలవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం,ఉకొండి సర్పంచ్ పోలగోని సైదులు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్,మేకల శ్రీనివాస్ రెడ్డి,మారగొని అంజయ్య,కొండవీటి మోహన్ రెడ్డి,కొండవీటి రాంరెడ్డి,వార్డ్ మెంబర్ బత్తుల శేఖర్,మాజీ వార్డ్ మెంబర్ నాతి లింగస్వామి,పనస మురళిగౌడ్,కొండవీటి శ్రీనివాస్‌రెడ్డి,మార్త మోహన్‌రెడ్డి,నాతి పెద్ద స్వామి,బత్తుల సైదులు, పలివెల గ్రామ

## రాంరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో మంచినీటి కష్టాలకు ముగింపు...

### నూతన బోర్ పాయింట్ పరిశీలన

**మర్రిగూడ,ఏప్రిల్26,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీవాసుల చిరకాల మంచినీటి సమస్యను పరిష్కరించే దిశగా గ్రామ పంచాయతీ యంత్రాంగం చర్యలు చేపట్టింది. కాలనీలో నెలకొన్న మంచినీటి ఎద్దడిని తొలగించే లక్ష ్యంతో,నూతనంగా బోర్ వేయడానికి అనువైన స్థలాన్ని సర్పంచ్ లపంగి నర్సింహా ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలను తీర్చడమే మా ప్రధాన బాధ్యతని అన్నారు.ముఖ్యంగా వేసవి కాలంలో ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈ కొత్త బోర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని,సాంకేతిక పరిశీలన అనంతరం వెంటనే పనులను ప్రారంభించి,యుద్ధప్రాతిపదికన ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయన వెంట హైడ్రోజాలోజిస్ట్ ఏపూరి వెంకటేశం,వార్డు సభ్యులు లపంగి మహేందర్,కొండ గిరి ,ఉన్నారు.

## దుండగులపై కఠిన చర్య తీసుకోవాలి..

**మర్రిగూడ,ఏప్రిల్26,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడడానికి నేనున్నాను అని ముందుకు వచ్చి,తన 70ఎకరాల కోట్ల రూపాయల విలువచేసే వ్యవసాయ భూమిని అడవిగా మార్చి నోరులేని మూగ జీ వాలకు,పక్షులకు అడవిలో ఆహారం నీటి వసతి కల్పించిన అపార భగీరథుడు, పర్యావరణ ప్రేమికుడు,జలసాధన సమితి అధ్యక్షుడు దుచ్చెర్ల సత్యనారాయణ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని శివన్నగూడ సర్పంచ్ రాపోలు యాదగిరి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుచ్చెర్ల సత్యనారాయణకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ప్రభుత్వపరంగా రక్షణ కల్పించాల్సి ందిగా కోరుకుంటూ దాడి చేసిన దుండగులను చట్టపరంగా శిక్షి ంచాలని విజ్ఞప్తి చేశారు.

## బంగారం మైసమ్మ తల్లి పండుగ.

**రాజాపేట ఏప్రిల్ 26 ప్రభాతవా**

బసంత పురం గ్రామం లో రజక కులస్తుల బంగారు మైసమ్మ తల్లి పండుగ ఆదివారం జరిగింది.సర్పంచ్ మెండు రత్నమాల సత్తి రెడ్డి హాజరయ్యారు. గుడి నిర్మాణం కి ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి గుడి నిర్మాణం కి అయిన పూర్తి ఖర్చు భరించి గుడి నిర్మాణం చేపట్టారు. ఈ బంగారు మైసమ్మ తల్లి పండుగకి ఉప సర్పంచ్ గుళ్ళపల్లి రాజు గౌడ్,వార్డ్ మెంబర్లు మాధవి సురేష్, కవిత బాలకృష్ణ, ముల్కలపల్లి రమేష్, మెండు ఉపేందర్ రెడ్డి రాములమ్మ రామకోటి, మెండు భాస్క ర్ రెడ్డి, రజక కుల పెద్దలు రజక కులస్తులు పాల్గొని బంగారు మైసమ్మ తల్లి ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, సామూహిక భోజనాలలో పాల్గొన్నారు. గుడి నిర్మాణ దాత నిండు భాస్కర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

## సీఎం సహాయనిధి ఎల్ఓసి అందజేత



**మర్రిగూడ,ఏప్రిల్26,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామానికి చెందిన బరిగేల బుగ్గయ్య గుండె సంబంధిత శస్త్రచికిత్స తో అనారోగ్యంతో బాధ పడుతుండగా,స్థానిక నాయకులు విషయం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటన స్పందించిన ఆయన సిఎం సహాయనిధి మంజూరు చేయించారు.మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ చొరవతో మంజూరు అయిన సీఎం సహాయనిధి 2లక్షల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భరిగేల బుగ్గయ్యకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సత్తిరెడ్డి,ఏడుదొడ్ల విష్ణువర్ధన్ రెడ్డి,కాపర్తి రవి,చేగోజ్ వెంకటాచారి,బరిగల గిరి,జిట్ట నవీన్,మెగావత్ జగన్,పందుల అర్జున్,అలవాల శ్రీశైలం, పందుల ముత్తులింగం,బరిగల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## భార్యలు సర్పంచులు.. భర్తల పెత్తనం

**రాజాపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీలలో మహిళలకు రాజకీయ అధికారాన్ని కల్పించేందుకు ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా కనిపిస్తున్నాయి. రాజపేట మండలంలో 23 గ్రామపంచాయతీలకు 10 గ్రామ పంచాయతీలలో మహిళా సర్పంచులే ఉన్నారు. పేరుకే మహిళలు సర్పంచులు అయినా, అధికారాలు మాత్రం వారి భర్తల, కుటుంబ సభ్యుల చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అనేక చోట్ల సర్పంచ్ పదవిని మహిళలు చేపట్టినా, సమావేశాలు నిర్వహించడం, నిర్ణయాలు తీసుకోవడం, నిధుల వినియోగంపై చర్చించడం వంటి కీలక వ్యవహారాల్లో భర్తలు, కుటుంబ సభ్యులు ముందుండి వ్యవహరిస్తున్నారు. ప్రజలతో మాట్లాడేది, అధికారులతో చర్చించేది కూడా భర్తలేనని స్థానికులు చెబుతున్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్ విధానం అమలు స్థాయిలో వక్రీకృతమవుతోందని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మహిళలు స్వయంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకోకుండా, కుటుంబ సభ్యుల ఆధీనంలోనే ఉండిపోవడం వల్ల అసలు ఉద్దేశ్యం నెరవేరడం లేదని వారు అంటున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని ప్రాంతాల్లో మాత్రం మహిళా సర్పంచులు ధైర్యంగా ముందుకు వచ్చి స్వతంత్రంగా పాలన నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మరికొన్నిచోట్ల సర్పంచ్ భర్తలు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ఈ విషయంపై ఎంపిఓ, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అలాంటి ఉదాహరణలను పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మహిళలకు ఇచ్చిన హక్కులు నిజంగా వారి చేతుల్లోకి రావాలంటే, సమాజంలో దృక్కోణం మారాలని, మహిళలు స్వయంగా ముందుకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.

# మునుగోడు వార్త

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు...



**చండూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త:**

చండూరులో గల ఇందిరాగాంధీ చౌరస్తాలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం కోడి బ్రదర్స్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజు రోజుకు పెరిగిపోతున్నదని,నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి చండూరు పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పతినెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు,సామాజిక అవసరాల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని తెలిపారు.ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులకు, ప్రయాణికులకు చల్లని సురక్షి తమైన నీటిని అందించడం మాకు ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న,బుషిపాక వాసు,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్,షేక్ ఖలీల్,సమీరా షరీఫ్,మొగుదాల సత్తమ్మ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి,పున్న ధర్మేందర్,భీమనపల్లి శేఖర్,ఐతరాజు మల్లేష్, పందుల సత్యం,బోడ వెంకటేశం,గజ్జల కృష్ణారెడ్డి,ఇరిగి వెంకటేశం, సంగెపు శ్రీనివాసులు,సరికొండ వెంకన్న,బోడ విజయ్, పాల్గొన్నారు.

## శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు

**చండూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త:**





ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన సందర్భంగా ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలను నిర్వహించారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినీ సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలపడంతో ఎంతో ఆనందంగా ఉదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్,మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ ,చండూరు మున్సిపల్ కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్.తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

**అనంతగిరి ఏప్రిల్ 26 ప్రభాత వార్త :**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ‌ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.డిఎస్పికి ఎస్సై నవీన్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.తనిఖీకి ముందు సిబ్బందితో పోలీస్ పెరేడ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,రికార్డులను తనిఖీ చేశారు.పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని,గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు.సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింగారెడ్డి,హెడ్ కానిస్టే బుల్ జే రమేష్,డి. లక్ష్మయ్య, పి.సాగర్,నరేష్, వీరబాబు, సుధాకర్, నిరం జన్,వెంకటేశ్వర్లు,




## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల ఇలవేల్పు కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా స్థానిక శివాలయంలో ఆర్యవైశ్య మహాసభ మహిళ అధ్యక్షురాలు బెలిదె నర్మద ఆధ్వర్యంలో మహిళలందరూ పాల్గొని ఘనంగా పూజలు, అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. అలాగే పాల్గొన్న మహిళలకు లక్కీ డ్రా ద్వారా ఐదుగురికి చీరలు బహుమతిగా బహుమతిగా ఇచ్చారు. పూజ తదనంతరం ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ మాట్లాడుతూ ఆదిపరాశక్తి, ఆర్య మహాదేవి యొక్క అవతారమని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి స్వయంగా యే చెప్పిందన్నారు. ధర్మాన్ని నిలిపేందుకు స్త్రీల గౌరవాన్ని కాపాడేందుకు విష్ణువర్ధనుడిని అంతం చేసేందుకు వైశ్యుల ఔదార్యాన్ని ప్రపంచాన్ని చాటేందుకు కలియుగంలో తాను జన్మించానన్నారు. సతీదేవి తనకు జరిగిన అవమానానికి ప్రతిగా చితిమంటల్లో దూకినట్లుగానే నేను కూడా అగ్నిలోకి దూకి పుణ్యలోకానికి చేరుకుంటానని చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగం మండల అధ్యక్షుడు తేరటుపల్లి



హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, బెలిదె సత్యనారాయణ, గజ్జల భాస్కర్, రంగా వెంకటేశ్వర్లు, వాసా రామ్మోహన్, బుద్ధ కృష్ణమూర్తి, రేగొండ వేణుమాధవ్, జగిని వెంకన్న, బోనాల లక్ష్మీనారాయణ, శీల సత్యనారాయణ, బెలిదె నర్మద, బుద్ధ విమల, ఇమ్మడి కళమ్మ, పందిరి అరుణ, వాసా రాదా, చందా నాగలక్ష్మి, బోనాల పద్మ , పందిరి అనురాధ, పందిరి అర్చన తో పాటు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన మాజీ సర్పంచ్

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలో సాయి భవాని కృష్ణ ఈకో మోటార్స్ బైక్ షో రూం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ ఆదివారం ప్రారంభించారు. స్థానిక భువనగిరి రోడ్డులో యజమాని బొడ్డు బాబురావు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన బాబురావు ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ మండల నాయకులు గాదె ఎల్లేష్, బందెల రాములు, జిల్లాల గోవర్ధన్, పాలు రమేష్, మేకల రాములు, బైరబోయిన నర్సింహా, మేడిపల్లి శివ, సిలివేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ విధానాలు దక్షిణాది రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం

### న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి చలపతి రావు




**నకిరేకల్, ప్రభాత వార్త .ఏప్రిల్ 26,** కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని, ఎస్ఐఆర్ డీలిమిటేషన్ చర్యలు దక్షిణాది రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జె.వి చలపతి రావు ఆరోపించారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ఎస్ఐఆర్, డీలిమిటేషన్ చర్యల ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలపై సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఉత్తర భారతంలో పార్లమెంట్ స్థానాలను పెంచుతూ, దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాల్లో మార్పులు, ప్రజా ప్రయోజన చట్టాల రద్దు వంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. డీలిమిటేషన్ భవిష్యత్తులో ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకురాలు అరుణక్క, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కంచనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతికి ఎమ్మెల్యే చేయూత

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన పేద కుటుంబానికి చెందిన యువతి వివాహ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ కార్యకర్త ఎండి గౌస్ కుమార్తె పెళ్లికి రూ.10,000 సహాయాన్నీ 8వ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పరమేష్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా రవి, ఎస్.కే ఇబ్రహీం, ఎస్.కే ముబీన్, రుద్రవరం లింగస్వామి, ఇమ్రాన్, ఎస్.కే ఫరీద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



ఆర్యవైశ్య కుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టింది. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలలో వాసవి మాత చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీతా రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు యాదవ్, వనమా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వాస విద్యాసాగర్, పందిరి శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కౌన్సిలర్లు సుధాకర్, షబానా, గాలి యాదమ్మ, కోనేటి ఎల్లయ్య, జరిపోతుల సత్యనారాయణ కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, నిమ్మనగోటి శ్రీనివాస్, బొబ్బల సందీప్ రామ్ రెడ్డి, నాయకులు పాటి మాధవరెడ్డి, రేముడాల మధు, జగిని వెంకన్న, బుద్ధా కృష్ణమూర్తి, వేలుపల్లి సందీప్, రంగా వెంకటేశ్వర్లు, చందా వెంకన్న, వనపర్తి వీరేశం తదితరులున్నారు.

## మైసమ్మను దర్శించుకుని.. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ

**కేతపల్లి, ప్రభాతవార్త . ఏప్రిల్ 26,**



కేతపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామంలోని శ్రీబంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీబంగారు మైసమ్మ తల్లి ఫంక్షన్ హాల్‌కు భూమిపూజ చేశారు. గ్రామ అభివృద్ధికి ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, సర్పంచ్ నాగరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**డిండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త,** డిండి మండల పరిధిలోని గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు గ్రామంలో ఎవరు మరణించిన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం పట్ల గ్రామంలో ఉన్న పేదవారికి ఎంతో మేలు చేకూరుతుందని గ్రామస్తులు హెల్పింగ్ హాండ్స్ గ్రూపుని అభినందిస్తున్నారు. గ్రామంలో మందారి పురుషోత్తం (పాండు) కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అదేవిధంగా గోరేటి రామస్వామి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో బొల్లె శైలేష్. హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో సరికొత్త చరిత్రకు సిద్ధమైన డిండి విద్యార్థులు

**డిండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త,**

కరాటే మార్షల్ ఆర్ట్స్ రంగంలో హైదరాబాద్.గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోటలో జి.కె మాస్టర్ షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ నుంచి డిండి విద్యార్థులు అతి పెద్ద కరాటే ప్రదర్శన కరాటే విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స్థాయిలో జరిగింది. ఈనెల 26వ తేదీన గచ్చిబౌలి స్టేడియం వేదిక పై 45 నిమిషాల పాటు నిరంతర శ్రమ చేశారు. ఈచరిత్రాత్మక ప్రదర్శన లో డిండి గుండ్లపల్లి కి చెందిన విద్యార్థులు పి.వైశాలి, జి.అక్షిత గత మూడు నెలలుగా శ్రమ చేస్తూ నిన్న జరిగిన వరల్డ్ గిన్నిస్ రికార్డు లో కీలక పాత్ర సృష్టించారు. కరాటే విద్యార్థులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అని తెలిపారు. మా విద్యార్థులు ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డు పోటీలో పాల్గొనడం గర్వకారణం అని మాస్టర్ ఎస్. లక్పత్తి తెలిపారు. ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డు కార్యక్రమంలో 6 ఏళ్ల చిన్నారుల నుండి 60 ఏళ్ల వృదుల వరకు సుమారు 4వేల మంది పాల్గొన్నారు. ఈ మెగా ఈవెంట్ లో తమ ప్రత్యేకత చాటుకునేందుకు విద్యార్థులు సిద్ధమయ్యారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో పాల్గొన్న వారికి రికార్డును ధ్రువీకరించి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు.





# నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నిర్వాహకులకు ఆదేశం





**నల్గొండ రూరల్ ఏప్రిల్ 26 ప్రభాత వార్త:** నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న జి. చెన్నారం, ఎస్.ఎల్.బి. సి మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా లల్లాయిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలను, తాలు, తరుగు, తేమ, తూకం, తూకం వేస్తే యంత్రాలు, రిజిస్టర్లు, అక్కడ ఏర్పాటు చేసిన టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులతో పాటు, రైతులతో కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తాలు, తరుగు వంటివి లేకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో ధాన్యం వస్తే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. నాణ్యత ఉన్నవి, లేనివి రెండు కలిపి మిల్లులకు పంపించవద్దని, వేరువేరుగా పంపించాలని సూచించారు. అలాగే ధాన్యం సేకరణలో మిల్లులకు పంపించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# నల్లగొండ వార్త

## జిల్లా అభివృద్ధిలో వాసవి మాత ఆశీస్సులు ఉండాలి

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి



**నల్లగొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** జిల్లా అభివృద్ధిలో వాసవి మాత ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి అన్నారు.వాసవి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన వాసవీ మాత జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ ఆలీ, కలెక్టర్ కార్యాలయ సూపరింటిండెంట్లు , తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** వాసవి మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయం మరియు గాంధీ పార్క్‌లో ఘనంగా నిర్వహించిన వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుపుకుంటున్న తొలి వాసవి మాత జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించడం విశేషమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాసర, కాళేశ్వరం దేవాలయాలు మరియు గోదావరి పుష్కరాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, రామకోటి దేవాలయానికి 20 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, ధ్వజస్తంభం, మార్కెట్ యార్డ్ స్థలం 120 గజాలు మరియు దేవాలయ అభివృద్ధికి మరో 120 గజాలు అందజేసినట్లు చెప్పారు. గుడి ఎదుట పండ్ల మార్కెట్ ఏర్పాటు చేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్నానని వివరించారు. పట్టణంలో రామాలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వచ్చే సంవత్సరం ఉత్తర ద్వార దర్శనం వరకు పూర్తి చేస్తామని తెలిపారు. గాంధీ పార్క్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ పార్క్‌లోని భవనాన్ని పునర్నిర్మించేందుకు పూర్తి సహకారం అందిస్తామని, ప్రస్తుతం బాట లేని సమస్యను పరిష్కరించి, డీఎంహెచ్ఓ కార్యాలయం మారిన వెంటనే రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా రామాలయం, ఆంజనేయస్వామి ఆలయం, బ్రహ్మంగారి గుట్టలోని శివాలయ అభివృద్ధి పనులను రూ.100 కోట్లతో రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకాశం బజార్ వ్యాపారుల అభివృద్ధి కోసం ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని సమయాల్లో ప్రజలకు అండగా ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. భక్తి, సేవ, అభివృద్ధి అనే మూడు అంశాలలో పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,తహసిల్దార్ పరుశురాం ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగొనిరమేష్,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,మాజీ జెడ్పిసి వంగూరు లక్ష్మయ్య, కార్పొరేటర్లు కవిత ,పెరిక స్వాతి, ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు నాంపల్లి భాగ్య, నరసింహా, యమ మురళి, దైవాదినం,ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 26**

నార్కెట్పల్లి వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి అమ్మల కోవెల దేవాలయంలో ప్రత్యేక అర్చనలు, పంచామృత అభిషేకం, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిల్లకంటి శ్రీకాంత్‌గీత, పసునూరి శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ రుక్మిణి, ఇడుకుల్ల బిక్షమయ్య, మంచికంటి సంతోష్‌అంజలి, పసునూరి సంపత్, బండారు రాధిక, సంధ్య ఆర్యవైశ్య నాయకులు, పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అవమానం

## ఖండించిన ఆసరా సంస్థ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 26** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని నార్కట్ పల్లి మండల తహ సీల్దార్ కార్యాలయంలో నిర్లక్ష్యంగా మూలకు పడేయడంపై ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రభుత్వ కార్యా లయంలోనే మహనీయుల చిత్రపటాలకు కనీస గౌరవం దక్కకపోవడం శోచనీయమని అన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ కర్త చిత్రాన్ని గౌరవప్రదమైన స్థలంలో ఉంచకుండా, దుమ్ము ధూళితో మూలకు పడేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ కార్యాలయాల్లో మహ నీయుల విగ్రహాలు, చిత్రపటాలను గౌరవంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన అంబేద్కర్ ను, ఆయన ఆశయాలను అవమానించడమే. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, అంబేద్కర్ చిత్రపటాన్ని తగిన స్థలంలో ఏర్పాటు చేసి, సముచిత గౌరవం కల్పించాలి" అని డిమాండ్ చేశారు.



# ఐకేపీ కేంద్రంలో ధాన్యం మాయం

## నల్లగొండ మండలం మామిళ్లగూడెంలో రైతుల ఆందోళన

**నల్గొండ రూరల్ ఏప్రిల్ 26 ప్రభాత వార్త:** అన్నదాతకు కష్టకాలం మొదలైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. కళ్లముందే మాయమవు తుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నల్లగొండ మండలం మామిళ్లగూడెం ఐకేపీ కేంద్రం పరిధిలో గత 25 రోజులుగా వరుస దొంగతనాలు సాగుతున్నాయి. ముఖ్యంగా చెన్నారం మాజీ సర్పంచ్ మెట్టు యాదయ్య మామయ్య గుర్తు తెలియని వ్యక్తులు రాత్రివేళల్లో ధాన్యం బస్తాలను అపహరిస్తున్నారు. పంట కోసి విక్రయానికి సిద్ధం చేసుకున్న తరుణంలో ఈ దోపిడీలు జరగడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, రాత్రి పహారా పెంచి దొంగలను పట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని రైతన్నలు హెచ్చరిస్తున్నారు.





## జన గణనను జాగ్రత్తగా నిర్వహించాలి

**బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

జన గణన 2027 ను పారదర్శకంగా, సమగ్రంగా, జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జరిగిన సూపర్వైజర్స్,ఎన్యుమరేటర్లకు జనగణన 2027 ఫేజ్ 2 శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జనగణన శిక్షణ తరగతులు పూర్తి అవగాహన కలిగి గృహాల గణనలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణను సమగ్రంగా, నాణ్యంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు




## స్వీయగణనకు శ్రీకారం.

### . జిల్లాలో సెన్సస్-2027 ఘనంగా ప్రారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో సెన్సస్-2027 స్వీయగణన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వయంగా పాల్గొని తన స్వీయగణనను పూర్తి చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ. భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు సమగ్రంగా పాల్గొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ రవినాయక్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి. శ్రీనివాస్ తదితరులు హాజరై కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, స్వీయగణన ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. తాను స్వయంగా ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొంటూ, ప్రజలు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఖచ్చితమైన గణాంకాలు దేశ అభివృద్ధికి పునాది అని, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు, భవిష్యత్ ప్రణాళికలకు ఈ గణాంకాలు కీలకంగా మారతాయని వివరించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు మాట్లాడుతూ, స్వీయగణన ప్రక్రియను సులభతరం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేయాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు విస్తృత ప్రచారం చేపట్టి ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.జిల్లాలో ఇప్పటికే స్వీయగణన ప్రక్రియకు మంచి స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు. ఎటువంటి అంతరాయాలు లేకుండా కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని, నిర్ణయించిన గడువులో లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, వాసవి మాత విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల అభ్యర్థనను గౌరవిస్తూ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించడం విశేషమని తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వాసవి దేవాలయాలు, ఆర్యవైశ్య సత్రాల్లో ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు నిర్వహించడం జరుగుతోందని వెల్లడించారు.జిల్లా యువజన , క్రీడల అధికారి ధనంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున జరుపుకునే వాసవి మాత జయంతి ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మరింత ఘనంగా నిర్వహించబడుతుండటం ఆనందదాయకమని పేర్కొన్నారు. వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వాసవి సంఘం అధ్యక్షులు మహేష్, జిల్లా అధ్యక్షులు కే. చంద్రశేఖర్, ప్రాంతీయ కార్యదర్శి ఎ. రమేష్, కార్యదర్శి జె. హనుమంతరావు, సభ్యులు పి. మనోహర్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్. కృష్ణమూర్తి, జి. శ్రీనివాస్, పి. సోమన్న, కె. రాజేందర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు కొనుగోలు కేంద్రాలనే వినియోగించాలి

**అడ్డగూడూరు, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)**

:రైతులు మధ్యవర్తులను నమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సూచించారు. ఆదివారం మండలంలోని గట్టుసింగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని సరిగా ఆరబెట్టి 17 శాతం తేమ మించకుండా తీసుకురావాలని తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదనంతరం ఇందిరమ్మ లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించి, మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుతుల ఉపేంద్ర నాగరాజు, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగ చారి, ఏఈ గోపి, ఏఈవో నవనీత, ఏపిఎం కళావతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, వెల్దేవి సర్పంచ్ రాచకొండ రమేష్, రేపాక(డి)సర్పంచ్ ముక్కామల శ్రీకాంత్, అజింపేట సర్పంచ్ కన్నబోయిన లింగస్వామి, గట్టుసింగారం ఉపసర్పంచ్ చెరుకు నరసింహ, నాయకులు వల్లభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులవల్లభట్ల నర్సయ్య, సీసీ ప్రసాద్, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు



## యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

**బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. మండల ంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 44వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బొడ్డు రజిత భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు కాడిగళ్ళ బాబురావు వార్డ్ సభ్యులు దొడ్డి అఖిల రమేష్, పెంట బోయిన భాను శ్రీ వేణు, మంద భాస్కర్, కడెం వెంకటేష్, కడెం సంపూర్ణ కిరణ్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ భుషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, నాయకులు మంద ఉప్పలయ్య, బొడ్డు శివ బాబు మునిగళ్ళ కృష్ణ, ముఖేష్, శివ, బండారి శివ, మంద సాయి, నవదీప్ తదితరులు ఉన్నారు

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**గుండాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో వాసవి మాత జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోవడంతో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘ చైర్పర్సన్ కల్వ సుజాతలకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బజ్జూరి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు దాస ప్రసాద్, ఇమ్మడి దశరథ ,బుక్క కృష్ణమూర్తి ,గట్టు సత్యనారాయణ, కొత్త రమేష్ ,శ్యామ్ శెట్టి శ్రీనివాస్, బుక్క సుధాకర్, బుక్క బాల లింగం, తాడిశెట్టి లింగమూర్తి ,బజ్జూరి కిరణ్ ,సతీష్ ,సంతు, వెంకన్న ,శేఖర్ తో పాటు ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నేడు ఎరువుల షాపులు బంద్

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మహారాష్ట్రలో అగ్రి ఇన్ ఫుట్స్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీలర్ల సమస్యలపై నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు.సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆల్ ఇండియా అసోసియేషన్ వారి పిలుపుమేరకు తెలంగాణ ఫర్టిలైజర్ ఆగ్రో ఇన్పుట్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చారు. దీనికిగాను సోమవారం స్వచ్ఛందంగా షాపులు మూసివేసి సంపూర్ణ మద్దతు తెలుపనున్నట్లు జిల్లా అసోసియేషన్ ప్రకటించింది. మంగళవారం యధావిధిగా షాపులు తెరవనున్నట్లు తెలిపారు

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎడ్ల సత్తిరెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**

:సీనియర్ రిపోర్టర్ పాక జహంగీర్ తండ్రి కొమరయ్య ఈ నెల 22న అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో, వారి కుటుంబాన్ని భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల సత్తిరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో అనాజిపురం మాజీ ఎంపీటీసీ, సిపిఎం నాయకులు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరికొండ అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షానూర్, కుటుంబ సభ్యులు పాక మల్లేష్, వల్లాల లింగయ్య తదితరులు, బంధువులు పాల్గొన్నారు.



## ప్యాక్స్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే: గొంగిడి

**బొమ్మలరామారం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని సహకార సంఘం చైర్మన్ గుదే బాల నర్సయ్య కుటుంబాన్ని ఆదివారం ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల సహకార సంఘం చైర్మన్ కుమారుడు గుదే హేమంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో హాస్పటల్ నుండి వచ్చి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరమశించి వారి కుటుంబానికి మనోధైర్యం తెలిపారు.. ఆమె వెంట స్థానిక సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్. మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుక్కదువ గణేష్. బండి సత్యనారాయణ కొడిమాల వంశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎదవారి సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.**

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేద వారందరికీ సొంతింటి కల సహకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మండలంలోని దుబ్బ తండా గ్రామ పంచాయతీకి చెందిన మాలోత్ శివ జ్యోతి నూతన ఇందిరమ్మ గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు తోబాటు అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించడంతోపాటు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా చేయూత పథకం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ తదితర పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా రంజక



సంక్షేమ పథకాలను అందుకుంటున్న లబ్ధిదారులు ప్రచార కర్తలుగా పనిచేసి ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, స్థానిక సర్పంచ్ మాలోతు ఇందిరాగిరిబాబు, గ్రామ కార్యదర్శి పందిరి సుచరిత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాసవిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వాసవిమాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బంగారుగడ్డ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం పెంపొందించుకొని సంస్కృతి సంప్రదాయం పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ దంపతులను వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, ఆలయ కమిటీ ప్రతినిధులు కర్నాటి రమేష్, గౌరు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఆదివారం జి జె సి గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్సులు గౌరు వెంకటేశ్వర్లు, జంగిలి యల్లయ్య యాదవ్, కోశాధికారి సైదులు, నరసింహారావు లు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ కి వ్యాయామం ఎంతో అవసరం అని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి వచ్చే వ్యాయామకారులకి పూర్తి సౌకర్యాలు కల్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులకి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి , 17వ వార్డు కౌన్సిలర్ నూకల కవిత, వాకర్స్ అధ్యక్షులు గూడపూరి లక్ష ్మణ్, ప్రధాన కార్యదర్శి



కన్నబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటరత్నం, చిన్న వెంకన్న, కృష్ణ కాంత్, రత్న కుమార్, రాధిక, శివ, ఫిజికల్ డైరెక్టర్ సోమన బోయిన శ్రీనివాస్ యాదవ్,వంకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ బదిలీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి బదిలీ అయ్యారు. రెండేళ్ల క్రితం తెలంగాణ ప్రభుత్వం మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ స్థాయిని సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఉన్నతీకరించి ఐ ఏ ఎస్ స్థాయి అధికారిని సబ్ కలెక్టర్ గా నియమించింది. మిర్యాలగూడ మొదటి సబ్ కలెక్టర్ గా ఐ ఏ ఎస్ అధికారి అయిన నారాయణ అమిత్ నియమితులై ప్రభుత్వ పాలనలో



తనదైన ముద్ర వేశారు. భూ సమస్యల సత్వరం పరిష్కరించడంతో పాటు తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం గుర్తించగా సమర్థవంతంగా సర్వే పూర్తి చేసిన ఘనత నారాయణ అమిత్ కే దక్కింది. సాధారణ బదిలీల్లో భాగంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ని గ్రేటర్ హైదరాబాద్ శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 26ప్రభాత వార్త**

మాడలంలోని అగామోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2004,2005 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు,ఆదివారం నాడు గత 20 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనంలో,ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగ క్షేమాలను తెలుసు కున్నారు.కార్యక్రమం లో, పాఠశాల పూర్వ ఉపాధ్యా యులు తదితరులున్నారు



## జనగణనలో కుటుంబ వివరాలు నమోదు చేసిన ఎమ్మెల్యే

**..జనగణనకి ప్రజలు సహకరించాలి**

మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



జనగణనలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఎన్యూమరేటర్లకి బీ ఎల్ ఆర్ తన కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 2027 జనగణనకు ప్రజలు సహకరించాలని కోరారు. దేశ అభివృద్ధి భవిష్యత్ అవసరాల కోసం జనగణన ఎంతో అవసరం అని, వివరాల కోసం ఇంటివద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకి కుటుంబ సభ్యుల వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని కోరారు. ఆదిశగా ప్రజా ప్రతినిధులు ప్రజలను చైతన్య పర్చాలని కోరారు.

## నేడు తిమ్మాపురం ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపిత

**వేజాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త):**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం (ఏప్రిల్ 27) ఉదయం 07:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీకాంత్ తెలిపారు.ఈ మేరకు గ్రామ ప్రజలు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వేములపల్లి, ఏప్రిల్ 26ప్రభాత వార్త**

20002001 సం,, లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. వారు చదువుకున్న 10వ తరగతి నేటికీ 25సం,, గడిచి సిల్వర్ జూబ్లీ కావడం విశేషం ఈ సందర్భంగా వారు ఆనందోత్సవాలా నడుమ వారి పూర్వ అనుభూతులను పంచుకున్నారు విద్యార్థులు ఒకరినొకరు స్నేహపూర్వకంగా పలకరించుకొని, గత స్మృతులలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పుట్టల నాగయ్య కోట వెంకన్న సట్టు భాస్కర్,దైద గిరి జే సైదులుఎం సునీత కవిత భవాని రేణుక కలమ్మ మలాకి, సైదులు, పండగ సైదులు, రాజు,రామ్ లక్ష ్మణ్, జి నాగారజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 26. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ మండలం సిత్య తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ఆర్ ),ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వేదికగా నిలిచే పంచాయతీ భవనాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. అదేవిధంగా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ధనావత్ రవి నాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏఈఈ గుగ్గులోతు వరలక్షి ్మ, ఎంపీవో మాతంగి రమేష్, గ్రామ కార్యదర్శి రవికిరణ్,వార్డు సభ్యులు,నాయకులు తదితరులున్నారు.

## మిత్రుడి కుటుంబానికి,ఆర్థిక చేయూత

**మాడుగులపల్లి, ఏప్రిల్ 26ప్రభాత వార్త**

మండలంలోని, ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన అండెం శ్రీ రాములు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా,2004, 2005 సంవత్సరంలో ఆగామోత్కూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో, పదవతరగతి చదివిన తోటి మిత్రులు,శ్రీ రాములు కుటుంబసభ్యులకు 50,000 వేల రూపాయలను అందచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తోటి మిత్రులకు,ఎలాంటి సమస్యలు ఎదురైన ఆదు కుంటామని తెలిపారు



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య మెరుగైన సదుపాయాలు

## మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి

**నేరేడుచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాలలోనే నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు ఉంటాయని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ప్రజాపాలన ప్రగతిప్రణాళిక"కార్యక్రమంసంక్షేమవారోత్సవాలముగింపు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఎస్ సీ, ఎస్ టి, బీసీ బాలుర వసతిగృహాల వార్డెన్ల సమన్వయంతో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలోపిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీ, మానవహారంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఎస్ సి బి సి ఎస్ టిసంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు సౌకర్యాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో,హాస్టల్లలో తల్లి దండ్రులు తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ సంక్షేమఫలాలను సద్వినియోగ పర్చుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం బాలు




ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు వార్డెన్ లు చందూలాల్, వెంకటేష్, దేవదాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,లయన్స్ క్లబ్,వాసవి క్లబ్ ప్రతినిధులు షేక్ యూసుఫ్ చిత్రం విశ్వనాథ్ బాల వెంకటేశ్వర్లు నీలా రామ్మూర్తి ఉపాధ్యాయులు ఎం సైదులు ఎం జానకిరాములు ఎం నాగమణి ఎం బాలు ఎం యాదగిరి టి రామ్మూర్తి సంకలమద్ది రాంరెడ్డి యారవ శ్రీనివాస్ హాస్టల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు




# మున్సిపల్ కార్యాలయంలో యోగా

**నేరేడుచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సండే ఫండే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు ఆద్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పల్లె వెంకట్ రెడ్డి ఎన్నిక

**హుజూర్ నగర్ టౌన్,ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పల్లె వెంకటరెడ్డి తిరిగి రెండవసారి ఎన్నిక అయ్యా రు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి సోమవారం పత్రిక విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 25 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభల్లో రెండవ సారి రాష్ట్ర కమిటీ సభ్య నిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 3 రోజులు పాటు కొనసాగిన ఈ మహా సభలలో దేశంతో పాటు రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి, రైతాంగ ఉద్యమ పోరా టాల కు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. స్వామినాథన్ కమిటి



సిఫారసులు అమలు చేయడంతో పాటు రుణమాఫీ చట్టాన్ని పార్ల మెంట్ లో ఆమోదిం చాలని, పంటల రుణ ప్రణాళికను ఆర్బిఐ ఆదేశాల మేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని సవరించి ప్రతి రైతుకు గిట్టు బాటు ధరలు కల్పించాలన్నా రు.పంటల బీమా పథకం, వ్యవసాయ ప్రణాళి కను శాస్త్రీయం గా ప్రభుత్వం జరపాల న్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని కోరా రు. కౌలు, పోడు రైతుల సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రైతాంగ, రైతు కూలీల సమస్యలపై, నిరంతరం పోరాడు తుందన్నారు.

# వైభవంగా శ్రీవాసవీ మాత జయంతి అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు ఏప్రిల్, 26 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో, శ్రీవాసవీభవన్లో దుర్గాదేవి ఆలయములో ఆదివారం శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా అర్చనలు, అభిషేకములు, మంగళహారతులు, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మండలములోని అన్ని గ్రామాలాలో శ్రీవాసవీమాత అమ్మవారి జయంతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధక్రిష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశార్మ, శివ ధనుంజయశర్మ, భాణుకిరణ్శర్మ, సాయిమహేశ్ శర్మ, నరగిరినాధుని నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషుతో పాటు పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబాల భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**నేరేడుచర్ల ఏప్రియల్ 26 ప్రభాతవార్త**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ఆదివారం వాసవి వనితా క్లబ్బు ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయ మంటపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ కుంకుమ పూజలు, అష్టోత్తర నామాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాసవి మాతా కు జై అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారుగుండ్ల వెంకటేశ్వర్లు వనితా క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, మాజీ డిస్ట్రిక్ట్ చైర్మన్ లు కంది బండ శ్రీనివాస రావు, కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, మాజీ అధ్యక్షులు ఊటుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ్య, రాచకొండ అంజయ్య, కంది బండ నాగేశ్వరరావు, పోతుగంటి సత్యం, గుంటూరు శ్రీనివాస్, కొక్కండ్ల వెంకటేశ్వర్లు, తడకమళ్ళ పరమేశం, చందా కిషన్, చక్కా లక్ష్మణ్, వనితా క్లబ్ అధ్యక్షులు చారు గుండ్ల మల్లికాంబ, కోశాధికారి జగిని శివాని,కంది బండ శోభ, కంది బండ కళావతి, కంది బండ శైలజ,గరిణె జ్యోతి, చెరుకు కవిత, పోతుగంటి పద్మ ,జగిని పుష్పలత రాచకొండ ధనలక్ష్మి ,గోళ్ళ పద్మ, కొక్కండ్ల సుజాత,మాశెట్టి నర్మద, రేపాల రాజ్యలక్ష్మి గరిణె ధనలక్ష్మి, కట్టమూడి విజయలక్ష్మి, పాల్వాయి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా మేడే ఘనంగా నిర్వహించాలి

**హుజూర్ నగర్ రూరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త**



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వాడవాడల్లో జెండాలు ఎగురవేసి మే డేను ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ చికాగో నగరంలో హే మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాటంలో అమరుల రక్త తర్పనంతో ఏర్పడిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు అనేక స్ఫూర్తితో పోరాటాలు చేసి విజయాలు సాధించడం జరిగిందని అన్నారు. మే డే స్ఫూర్తితో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు మే డే సందర్భంగా జరిగే ర్యాలీలలో సభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ,మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, షేక్ సైదా ,మాదూరి నరసింహ చారి, సిద్దిల వెంకటయ్య, షేక్ ఖాసిం, వెల్లం శెట్టి వీరస్వామి, బండి గోపి తదితరులు పాల్గొన్నారు.

# రఘుకు మద్దతుగా తరలిన బిఆర్ఎస్ నాయకులు

**గరిడేపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు బి ఆర్ ఎస్ పార్టీలో చేరటాన్ని స్వాగతిస్తూ ఆయనకు మద్దతుగా గరిడేపల్లి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఫౌండేషన్ అధినేత పిలుట్ల రఘు బిఆర్ఎస్ పార్టీలో చేరటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రఘు నేతృత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. తరలి వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, సందీప్ నాయక్, మండల యువజన సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, గాయకుడు నరసింహ, రవీందర్ నాయక్, బాలు నాయక్, నరేందర్ నాయక్, కోటయ్య, రామయ్య, అనిల్, ఈశ్వర్, గోవిందరెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.



# బీజేపీ కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

**పాలకీడు, ఏప్రిల్,26, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని పలువురిని పరామర్శించిన బీజేపీ పార్టీ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాలకీడు మండలం రావిపహాడ్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కాటా వెంకటేశ్వర రెడ్డి, తల్లి, ఇటీవల మరణించడం వలన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గంద్ర కాటమరాజు, బీజేపీ గ్రామ అధ్యక్షులు కాటా కృష్ణారెడ్డి, కోటిరెడ్డి , మాజీ సర్పంచ్ దానయ్య తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాలకీడు మండల ఎస్టీ నాయకులు మలోతు లక్ష్మా, చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నరి నాయక్, బీజేపీ పార్టీ జిల్లా కౌన్సిల్ నెంబర్ గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కొండ నాగమణి శ్రీను, మేకల శ్రీను,మండల నాయకులు పాల్గొన్నారు.



## ౯౦ శాతం సబ్సిడీపై జిప్సం పంపిణీ కి సిద్ధం

**మునగాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

రైతులకు 90 సబ్సిడీ పై జిప్సం పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఏవో బి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలానికి 70 టన్నుల జిప్సం కేటాయించినట్లు తెలిపారు.చౌడు భూములు ఉన్న రైతులు ఎకరానికి 500 కిలోల వరకు జిప్సం ను వేసుకున్నట్లయితే చౌడు విరిగిపోయి పంట దిగుబడి ఎక్కువగా రావడానికి అవకాశం ఉందన్నారు.ఒక టన్ను పూర్తి ధర 5,340 కాగా 90 సబ్సిడీ పై రైతు టన్ను కు 534 రూపాయలు డిడి అందించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. గరిష్టంగా ఒక రైతుకు 10 ఎకరాల వరకు అనగా 5 టన్నుల జిప్సం సబ్సిడీపై అందించనున్నట్లు చెప్పారు. 50 కిలో ల బస్తాల రూపంలో మునగాల రైతు వేదిక నుండి సరఫరా చేయబడునున్నట్లు తెలిపారు.కావలసిన రైతులు రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో పూర్తి సమాచారంతో పొందాలన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సిరిపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు కొట్టే పనులు నేడు చేపడుతున్నందున ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు 11 కెవి సిరిపురం ఫీడర్ పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏఈ గణేష్ తెలిపారు. సిరిపురం, నారాయణపురం గ్రామాల వినియోగదారులు విద్యుత్ సరఫరా లో కలిగే అంతరాయానికి సహకరించాలని కోరారు.

## బేగంపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**రాజాపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు పాలకవర్గం ఆదివారం వినతిపత్రం సమర్పించారు . గ్రామంలో అభివృద్ధి పనులు సాగాలంటే నిధులు చాలా అవసరమని సర్పంచ్ అనుష సుమన్ అన్నారు. ప్రజా సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే తమ గ్రామానికి నిధులు కేటాయించి గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ కేంద్రం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉందని, అంగన్వాడి కేంద్రంలో సరైన సౌకర్యాలు లేక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామపంచా యతీ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతుందని ఆమె వివరించారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని సిసి రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారని, ఇదే విధంగా గ్రామంలో మహిళా సంఘాలు, మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్న బయట నుండి వచ్చే మహిళా అధికారులతో గ్రామ అభివృద్ధి గురించి చర్చించాలన్న చాలా ఇబ్బంది అవుతుందని తమకు ఒక కార్యాలయం కావాలని అందుకు మహిళా భవన్ నిర్మించాలని గ్రామ మహిళలు కోరుతున్నారని సర్పంచ్ అనుష సుమన్ వివరించారు. గ్రామంలో ఏది కొత్త కార్యక్రమం ప్రారంభించాలన్న గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న నిధులు చాలా ముఖ్యమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తమ గ్రామ పరిస్థితిని అర్థం చేసుకొని తగినన్ని నిధులు కేటాయించాలని స్థానిక సర్పంచ్ అనూష సుమన్ ఉపసర్పంచ్ బద్ద మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్ లను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాలతో సత్కరించి, గ్రామ అభివృద్ధికి సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**మునుగోడు,ఏప్రిల్26,ప్రభాతవార్త:**

మునుగోడులో సిఐటియు మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న భాగ్యమ్మ కుమార్తె అనూష వివాహం కరుణాకర్‌తో ఆదివారం ఘనంగా జరిగింది. వివాహ మహోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకటరెడ్డి,డిసిసి అధ్యక్షులు పూన్న కైలాష్ నేత,వివిధ పార్టీల మండల నాయకులు మారగోని అంజయ్య,మందుల సత్యం బొడ్డు నాగరాజుగౌడ్,పాల్వాయి వెంకటరెడ్డి,పాల్వాయి జితేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్‌రెడ్డి,సురిగి చలపతి,గురిజ రామచంద్రం, జిట్టగోని యాదయ్య,పందుల భాస్కర్,ఈఎల్‌వి ఫౌండేషన్ వైస్ చైర్మన్ అశోక్,టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు నల్గొండ అంజి,పలువురు రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు.

## కుమ్మర్ల సర్వసభ్య సమావేశం



**మోటకొండూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మండలంలోని కుమ్మర్ల సర్వసభ్య సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కుమ్మర్ల మండల అధ్యక్షులుగా ఇక్కుర్తి గ్రామానికి చెందిన కొరుటూరి మధు,ప్రధాన కార్యదర్శిగా పచ్చర్ల ఉప్పలయ్య,కోశాధికారిగా శనిగరం పరుశరాములు మండల యువజన విభాగం శనిగరం ప్రదీప్ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో రాష్ట్ర వృతిదారుల ప్రధాన కార్యదర్శి గంగాధర్, జంగయ్య కుమ్మర్లను రాజకీయంగా వృత్తిపరంగా అభివృద్ధి చెందాలని త్వరలోనే యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర్ల భారీ బహిరంగ సభసమావేశం ఏర్పాటు చేయ నున్నారు అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గంలో ఆరు మండలాల ఇంచార్జ్ అసో సియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్, జిల్లా కోశాధికారి తాడుల ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్,యాదాద్రి భువనగిరి జిల్లా సలహా దారులు తాడూరు బాల శంకర్,చినగారి బలరాం,గంగదరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు

**మోటకొండూర్, ఏప్రిల్ 26, ప్రభాత వార్త:**

గత కొంత కాలంగా మండల కేంద్రంలోని వర్టూరు గ్రామం వెళ్ళు దారిలో మెయిన్ రోడ్డు పైన బాల్దా వెంకటేశం,కొందరు ఇండ్లు నిర్మించుకొని గత కొద్ది కాలంగా వారికి సంబంధించిన ఇంట్లోంచి మురుగు నీరు,మోరి నీరు రోడ్డు పై కి వదలడంతో చుట్టుపక్కల ఇండ్లలో ఉండే వారికి గ్రామ స్తులకు,రోడ్డుపైన వెళ్లే వారికి దుర్వాసన ఇబ్బంది కల్గిస్తున్నందున గ్రామస్తులు గ్రామపంచాయతీ సెక్రటరీ సంప్రదించగా మోటకొండూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్ గతంలో మురిగినీరు రోడ్డుపైకి రాకుండా తగు మరమ్మతులు చేసుకోవాలని నోటీసు ఇచ్చి చెప్పినారు,అయినా బాల్దా వెంకటేశం తన ప్రవర్తనలో మార్పురాకుండా అదేవిదంగా తన ఇంటి నుండి మోరి,మురుగు నీరు రోడ్డు పైకి వదిలినారు,రెండు సార్లు నోటీసులు ఇచ్చిన కూడా ఫలితం లేకుండా పోయిందని. ఈ విషయం గురించి శనివారం మధ్యాహ్నం 1:30 ప్రాంతంలో పంచాయతీ సెక్రెటరీ సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బందితో అక్కడికి వెళ్లి మురికి నీరును క్లీన్ చేస్తుం డగా బాల్దా వెంకటేష్ వాళ్ళతో కొట్లాట పెట్టుకొని,బూతుమాటలుతిట్టి,బెదిరించి,వారి విధులకు ఆటంకం కలిగించారని పంచాయతీ సెక్రెటరీ సంతోష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు బాల్దా వెంకటేష్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న ఇంటలిజెన్స్ డిజి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 26 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం తెలంగాణ ఇంటలిజెన్స్ డిజి అనిల్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమా లతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భాలయంలో స్వామి అమ్మ వార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రా లతో ఘనంగా ఆశీర్వచనం గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, శ్రీధరాచా ర్యులు, శ్రీనాథ ఆచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి,చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## మృతుని కుటుంబానికి సాయం

**రాజాపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన లింగాల దేవదాసు ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా ఆదివారం కుటుంబానికి పాముకుంట గ్రామస్తుల సహకారంతో 16 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాముకుంట వార్డ్ సభ్యులు రంగ నరేష్, బచ్చలి శేఖర్, సామాజికవేత్త గొడుగు బాలరాజు, కాకల నవీన్ కుమార్, వెంకటాపురం అశోక్, పట్నం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగపై ప్రత్యేక సమావేశం

**రాజాపేట ఏప్రిల్ 26 ప్రభాతవా**

రాజాపేట మండలం చల్లూరు గ్రామ దేవత శ్రీ కనకదుర్గమ్మ తల్లి పండుగ నిర్వహణపై ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు సమావేశం జరిగింది. అందరి అభిప్రాయాలతో పండుగ తేదీలు ఖరారు చేశారు. మే 30 శనివారం రాత్రి అమ్మవారికి బోనాల సమర్పణ, మే 31 ఆదివారం గ్రామ వనభోజనాలు కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మాణం జరిగింది. గ్రామస్థులందరూ కలిసి పండుగను ఘనంగా జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంత సుధాకర్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కుల పెద్దలు నాయకులు పలువురు ముఖ్యులు ప్రజలు ఉన్నారు.

## సాంప్రదాయంగా సామూహిక పారాయణ ం

**రాజాపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జై శ్రీమన్నారాయణ భక్తబృందం శనివారం రాత్రి సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమాన్ని సాంప్రదాయంగా నిర్వహించారు. సకల దేవతా నిలయమైన ఆలయంలో ముఖమండపం లో జై శ్రీమన్నారాయణ భక్త బృందం లలిత సహస్ర పారాయణం గోవింద నామాలు విష్ణు సహస్ర పారాయణం హనుమాన్ చాలీసా పారాణం చేశారు. అనంతరం దేవతామూర్తులకు మంగళహారతి అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. చామకూర అరుణ, రేపాక వైష్ణవి, రంగ లక్ష్మి, రేపాక భాగ్యలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి, నాళ్ల పద్మ, పెంట రజిత, ఉప్పల స్వప్న, బెజుగం స్వప్న, పుష్పలత తదితరులున్నారు

## మృతుల కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన శ్యాగ రామచందర్ మరణించడంతో ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యం, గ్రామానికి చెందిన జూపల్లి రమణమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. శ్యాగ రామచందర్ కుటుంబానికి గ్రామ సర్పంచ్ బొత్త రాములు 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు కాంగ్రెస్ నాయకులు పెద్ద గొల్ల కిష్టయ్య ఓబిసి అధ్యక్షుడు జూపల్లి తిరుపతి గ్రామ ఉపాధ్యక్షుడు శ్యాగ బాలరాజు, వార్డు సభ్యుడు గడిపే నర్సింలు , శ్యా గ మల్లేశం, గడిపే సత్యనారాయణ, కనకరాజు, కనకయ్య ,యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటేశం ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆలేటి శ్రీశైలం ,బ్యాగరీ అశోక్ పాల్గొన్నారు

# ధాన్యం అక్రమ రవాణా చేస్తున్న డిసిఎం పట్టుకున్న పోలీసులు

**ప్రభాతవార్తకు స్పందన**

**తిరుమలగిరి ఏప్రిల్ 26 ప్రభాతవార్త.**

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో కమిషన్ ఖరీదారులు రోజువారీగా రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని నాగారం మండలంలోని వసుధ రైస్ మిల్లులలో విక్రయిస్తామని మార్కెట్ నుండి వేబిలు తీసుకొని ఇతర మండలాలలో తుంగతుర్తి మండలం లోని గొట్టిపర్తి వెంపటి తిరుమలగిరి మండలంలోని వెలిశాల జలాల్పురంలో ఇదే కాకుండా మహబూబాద్ జిల్లాలో ఐకెపి మరియు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుంటూ ఒక్కోకింటకు 500 నుండి 700 వరకు అక్రమ సంపాదన సంపాదిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఈనెల 15వ తారీఖున మార్కెట్లో గోల్మాల్ అనే వార్త వార్త పేపర్ లో ప్రచురించిన దానికి స్పందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు రోజువారీగా మార్కెట్లో ధాన్యం కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని గొట్టిపర్తి ఐకెపి కేంద్రాల వద్ద విక్రయిస్తామని వెళ్లగా పోలీసులు మఫ్టీలో ఉండడంతో అది గమనించిన అక్కడి గ్రామస్తులు ఐకెపి కేంద్రాల్లో డీసీఎం లో తీసుకుపోయిన ధాన్యాన్ని అల్లోడు చేయనీయకుండా మరల వెనుకకు పంపడంతో పోలీసులు ఆ డీసీఎంను వెంబడించి జలాల్పురం పరిసర ప్రాంతాలలో ఆ డీసీఎంను స్వాధీనం చేసుకుని తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు ఇదే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి తిరుమలగిరి మార్కెట్ యార్డులో కమిషన్ ఖరీదార్లు గతంలో బోనస్ కోసం ఇప్పుడు అధిక సంపాదన కోసం ఈ విధంగా అమ్ముతున్నారని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు మార్కెట్ యార్డ్ లో పనిచేసే సిబ్బంది మరియు



అధికారుల అనుసం ధానంలో ఈ అక్రమ వ్యాపారం నడుస్తుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ శనివారం నాడు పోలీసులు డీసీఎం ను స్వాధీనం చేసుకోవడంతో అధికారులపై కొంత నమ్మకం ఉందని కొంతమంది రైతులు ప్రభతవార్తతో తెలిపారు తిరుమలగిరి మార్కెట్ యార్డులో ధాన్యాన్ని కొనుగోలు చేసి రోజుకు నాలుగు ఐదు డీసీఎం ల ద్వారా ఇతర ప్రాంతాలకు వివిధ ఐకెపి కొనుగోలు కేం ద్రాలకు అమ్ముతుండడంతో శనివారం అక్రమ రవాణా చేస్తున్న డీసీఎం లో పట్టుకొని డీసీఎం నెంబర్ ఎపి28టీఇ 7566 నెంబర్ గల డిసిఎం వాహనాన్ని పోలీసులు పట్టుకొని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు సివిల్ సప్లై వారికి అప్పగించామని ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఆర్యవైశ్యులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**సూర్యాపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

:ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు,వాసవి మాతా చేసిన ప్రాణత్యాగాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేడుకలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పర్యాటక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారి త్యాగాన్ని గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యలకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తు



చేశారు. ఆర్యవైశ్యలకు సముచిత స్థానం కల్పించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా మోరిశెట్టి నివేదితను నిలబెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఏఐసిసి సభ్యులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీఎంహెచ్వో పి వెంకటరమణ, సంక్షేమ అధికారి కే నరసింహారావు, యువజన సంక్షేమ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, కోశాధికారి లక్ష్మీ కాంత్, పట్టణ అధ్యక్షుడు మంచాల రంగయ్య, కార్యదర్శి కలకోట లక్ష్మయ్య, బండారు రాజా, తోట శ్యాం ప్రసాద్, బచ్చు పురుషోత్తం, తల్లాడ చందన్, గోపారపు రాజు, శ్రీరంగం రాము, కలకోట అనిత, లకుమారపు పద్మ, తెడ్ల పల్లవి ఆర్యవైశ్య సభ్యులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి మాత భూమి పూజ కార్యక్రమం

**తుంగతుర్తి . ఏప్రిల్ 26. ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వాసవి మాత ఆలయం సమేత నగేశ్వర స్వామి, విగ్నేశ్వరుడు ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం వేద పండితులైన, సూర్యాపేట వాస్తవ్యులు జై మొదట నగేశ్వర స్వామి పూజ, అనంతరం వాసవి మాత భూమి పూజ కార్యక్రమాన్ని తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలతో, ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, భూమి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, చప్పట్లతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సదాచార్ ట్రస్ట్ చైర్మన్, వాసవి మాత ట్రస్ట్ సభ్యులు ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ వాసవి మాత ఆలయ నిర్మాణంలో రాష్ట్ర, జిల్లా, మండల ,నియోజకవర్గం ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంలో ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం అయేంతవరకు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, సీనియర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు



ఓరుగంటి అంతయ, తాటికొండ సీతయ్యా, పోలవరపు సంతోష్ ఈగల లక్ష్మయ్య చర్విరాల మల్లయ్యా, బుద్దా వీరన్న, మాశెట్టి వెంకన్న, గోపారపు సత్యనారాయణ, గుండా శ్రీనివాస్ బండారు నాగన్న, ఓరుగంటి సూర్య ప్రకాష్ ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్, ఓరిగంటి శ్రీను, తల్లాడ చుక్కయ్యా, ఈగ సోమయ్యా, రామ నరసయ్యా, తాళ్ల పెల్లి సత్యనారాయణ, బ్రహ్మాండపల్లి సోమయ్యా , వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల నిర్మూలన, పిల్లల భద్రత అందరి బాధ్యత

**సూర్యాపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 5వ అంశం పిల్లల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన పై జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ అధ్వర్యంలో సోమవారం నుండి వారం రోజుల పాటు ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు, దీని కోసం సంభందిత ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పని చేస్తాం అన్నారు. అన్ని గ్రామాలకు పోలీసు సిబ్బంది వెళ్లి డ్రగ్స్ వల్ల జరుగుతున్న అనర్థాల గురించి, పిల్లల, యువత భవిష్యత్తుపై దుష్ప్రభావం గురించి వివరించడం జరుగుతుంది, డ్రగ్స్ వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు, మత్తుకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నారు. మన పిల్లలు మన సమాజాన్ని మాదకద్రవ్యాల బారినుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అని తెలిపినారు. గంజాయి సరఫరా, వినియోగం పై నిఘా ఉంచడం జరిగినది గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వారిపై, వినియోగించే వారిపై పోలీసు నిఘా ఉంచాం, వీరికి కౌన్సిలింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాము అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలని మాదకద్రవ్యాల రహిత ఆరోగ్యకర సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని కోరారు




## గజల్ కవిగా నేషనల్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు ఏబెల్ శశి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త):**



విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన వేదికలో నిర్వహించిన ఐదవ వార్షికోత్సవంలో గజల్ కవులు, గాయకులు, మ్యూజిక్ కంపోజర్లకు నేషనల్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు, కవి ఏబెల్ శశి గజల్ కవిగా నేషనల్ అవార్డును అందుకోవడం విశేషం. ఒక పత్రిక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన సాధనకు స్థానికులు, సాహిత్య ప్రియులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

## రామాలయ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)**



:సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటికుంటలో 50 ఏళ్ల నాటి రామాలయం భూమిని గ్రామానికి చెందిన మామిడి చైత్యన పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అదే గ్రామానికి చెందిన గట్టు రమేష్, గ్రామస్తులు ఆరోపించారు. ఆదివారం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోమటికుంట గ్రామంలో 50 ఏళ్ల క్రితం రామాలయానికి భూమిని కేటాయించినట్లు తెలిపారు. అందులో కొంత భూమి పక్కనే ఉన్న మామిడి సైదులు తీసుకొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రామాలయం ఉన్న భూమిని కూడా తన ఇంటితోపాటు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ ఇంటిపై బ్యాంకులో రుణం తీసుకున్నాడని తెలిపారు. విషయమై పెద్దమనుషుల సమక్షంలో సైదులను ప్రశ్నించగా తాను బ్యాంకు లోను క్లియర్ చేసి స్థలాన్ని రామాలయానికి అప్పగిస్తానని పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. తీర్మానం చేసి 30 నెలలు గడుస్తున్న నేటి వరకు బ్యాంకు లోను క్లియర్ చేయడం లేదని ఇదేమని ప్రశ్నిస్తే తమపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి రామాలయం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, రామాలయం భూమి రామాలయానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పెద్ద మేతరి మామిడి జానయ్యా, చెరుకుపల్లి అశోకు, మహేష్, చెరుకుపల్లి చంద్రయ్యా, గట్టు అచ్చయ్యా, మామిడి ఈదమ్మ లు ఉన్నారు

## జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త



:జనగణలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసిల్దార్ మారుతి రెడ్డి పిలుపునిచ్చారు. జనగణలో భాగంగా ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో పాల్గొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన 35ప్రశ్నలకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాలు తెలిపి నమోదుచేసుకోవాలని సూచించారు. జనగణనలో ప్రతి ఒక్కరి సహకారం ఉండే లక్ష ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమగ్ర సమాచారం అందించాలని దాంతో సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో మనకు అందాలంటే, ఇంటితో పాటు కుటుంబానికి సంబంధించి ప్రభుత్వం అడిగిన ప్రతి ప్రశ్నకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ, ఆర్ఐ లు సత్యనారాయణ, ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్ దేవరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవిమాతా జయంతి ఉత్సవాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కూర సంతోష్ ఆధ్వర్యములో వాసవి మాత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాసవి మాత ఉత్సవమూర్తితో పుర వీధుల్లో ఊరేగింపు, అమ్మవారికి పంచమృత అభిషేకాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమములో వైశ్య ప్రముఖులు పప్పుల శ్రీకాంత్, కూర భిక్షపతి, గందే చంద్రం, గంధే రమేష్, బండారి సత్తయ్య, ఉప్పుల చంద్రం, నార్ల శ్రీనివాస్, బొందుగుల శ్రీనివాస్, కూర నగేష్, ఉప్పుల అనిల్, కోటగిరి సతీష్, బండారి రమేష్, బొందుగుల రాజు, నందు, ఆర్యవైశ్య మహిళలు, యువజన సభ్యులు, వైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం

ధర్మసాగర్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):

ఎలుకుర్తి గ్రామంలో గ్రామ ఐక్య సంఘం ప్రగతి ఎస్జీ1 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్న రకం ధాన్యానికి రూ. 2,389, దొడ్డు రకానికి రూ. 2,369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ. 500 బోనస్ ఇస్తోందని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతులకు ఏటా రూ. 12,000 పెట్టుబడి సాయం అందిస్తున్నామని, త్వరలో ఇందిరా బీమా పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే రూ. 5 లక్షల బీమా 15 రోజుల్లో అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేష్ నాయక్, ఏపీఎం మహేందర్, సీసీ కవిత, సర్పంచ్ నరిశెట్టి సుధాకర్, ఉపసర్పంచ్ రమేష్, కమిటీ సభ్యులు రజిత, మనెవ ్మ, అనిత, విద్య, సరి ్, స్వరూప, హవ ాలి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో మేధా హై స్కూల్ విద్యార్థులు

ఏప్రిల్26(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్

హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లొ జరిగిన వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లొ కాజీపేట్ రహమత్ నగర్ చెందిన మేధా హైస్కూల్ ఏడుగురువిద్యార్థులు పాల్గొనివిజ యవంతంగా ,ఎ నిలిచారు. వీరిని స్కూల్ చైర్మన్, డైరెక్టర్, డాక్టర్, వి. మధుకర్ రెడ్డి, దివ్యశృతి రెడ్డిఅభినందించారు

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతి

ధర్మసాగర్ ఏప్రిల్ 26 (ప్రభాతవార్త )

: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి 1996 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరుతూ బి ఎన్ ఆర్ కె ఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు వైద్యం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధరిపల్లి చంద్రం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు తుడి అంజయ్యలు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమాజానికి అద్భుతమైన నిర్మాణాలు అందిస్తున్నప్పటికీ, వారికి కనీస భద్రత, సంక్షేమం, నీడ లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా ఉద్యమాలు, రాస్తారోకోలు, పోరాటాల ఫలితంగా 1996 చట్టం వచ్చినప్పటికీ కార్మికులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు అందడం లేదన్నారు. గత పాలనలో చట్టం నిర్వీర్యమైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో కార్మికుల్లో ఆశలు చిగురించాయని తెలిపారు. నిర్వీర్యమైన చట్టాన్ని తిరిగి సమర్థంగా అమలు చేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని, అసెంబ్లీలో కార్మికుల గోడును వినిపించాలని మంత్రిని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు

## స్నేహమేరా జీవితం

.కమలాపూర్: ప్రభాత వార్త.

.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో 30 ఏళ్ల నాటి స్నేహబంధం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన పుల్ల అశోక్ అకాల మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడగా, ఆయనతో 199596లో పదవ తరగతి చదివిన మిత్రులు ఆదుకునేందుకు ఒక్కటయ్యారు. అశోక్ హఠాన్మరణం విషయం తెలుసుకున్న అశోక్‌తో కలిసి 199596లో పదవ తరగతి చదివిన మిత్రులు చలించిపోయారు. మానవత్వంతో ముందుకు వచ్చి ..17,500 విరాళాలు సేకరించి అశోక్ కుటుంబానికి అందజేశారుస్నేహానికి కాలం చెల్లదు, ఆపదలో ఆదుకోవడమే నిజమైన స్నేహం" అని వారు తెలిపారు. మూడు దశాబ్దాల తర్వాత కూడా స్నేహాన్ని ఇలా నిలబెట్టుకోవడం, కష్టంలో ఉన్న మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల ఉప్పల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల వయసులో నాటిన స్నేహ బీజం 30 ఏళ్ల తర్వాత కూడా నీడనిస్తూనే ఉందని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూకార్యక్రమంలో పాల్గొన్న తొట్ల.రాజు యాదవ్



,ఏప్రిల్26(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్

వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండల్ లోని 46 డివిజన్లోని మడికొండ నగరం చెందిన ఎండి, అమీనాబేగంకి ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్, తొట్ల. రాజు యాదవ్,. ఇందిరమ్మ కమిటీ సభ్యు లు, వసు , అరూరు. తిరుపతి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి

ఏప్రిల్26(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్

మామ్నూర్ లోని వినయ్ ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేనియోజకవర్గంలోని అయినవోలు మండల్ ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన బండి. కుమార్ కుమారుడైన బండి. రాజు, కస్తూరి వివాహంలో పాల్గొని నూతవధువరులకు శుభాకాంక్షలుతెలియజేసి, ఆశీర్వదించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి, నూతన దంపతుల దాంపత్య, జీవితం, ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో నిండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్, మార్నేని. రవీందర్రావు, మాజీ కార్పొరేటర్, తొట్ల. రాజుయాద వ్, బండి. శీను, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరు లు పాల్గొన్నారు

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు.

సూర్యాపేట, ఏప్రిల్ 26(ప్రభాత వార్త)

: తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ సూర్యాపేట పర్యటన నేపద్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలు గమనించగలరని కోరారు.

## 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జాజిరెడ్డిగూడెం ఏప్రిల్26(ప్రభాత వార్త):



అర్వపల్లిలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలకు చెందిన 201011 విద్యా సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు 15 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం అర్వపల్లిలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దబ్బేటి జ్యోతి రాణి, వేణు, జగన్, శ్రీను, నాగయ్య, సుధాకర్, రాంప్రసాద్, సైదయ్య, సురేష్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోమారి శిల్ప, దాసరి నవ్య, సరిత, జె నవ్య, ఉజ్వల, పర్వీన్ బేగం, యాస్మిన్, జి ప్రసన్న, జి విజయ, లక్షి ్మ, జి స్వాతి, సంపత్, లింగరాజ్, లింగంపల్లి వేణు, ఉదయ్, అలవాల నాగరాజు, గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో బడిబాట కార్యక్రమం

.కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలో బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం వార్డెన్ కట్టయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రతి ఒక్క బిడ్డ ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఒకప్పటి ప్రభుత్వ బడులు కావివి. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని వసతులతో మన ప్రభుత్వ బడులు సిద్ధంగా ఉన్నాయి" అని వార్డెన్ కట్టయ్య వివరించారు. "వసతి గృహంలో ఉంటే పిల్లలకు చదువుపై పూర్తి ఏకాగ్రత కుదురుతుంది. ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి ప్రతి విద్యార్థి సందేహాలను నివృత్తి చేస్తాం. తోటి విద్యార్థులతో కలిసి గ్రూప్ స్టడీస్ చేసుకునే అవకాశం ఉంటుంది. 24 గంటల రక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ అన్నీ మేమే చూసుకుంటాం. మీ పిల్లల్ని మా కుటుంబ సభ్యులుగా చూసుకుంటాం" అని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. బడిబాటలో భాగంగా వార్డెన్ కట్టయ్య, ఇతరులు మండల కేంద్రంలోని వీధుల్లో పర్యటించారు. "ప్రభుత్వ బడి మన బడి, బంగారు భవితకు ఇదే వేదిక" అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో వేలకు వేలు ఫీజులు కట్టి అప్పులపాలయ్యే కంటే, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడులను ఎంచుకోవాలని సూచించారు. "ఈరోజు ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులే రేపు కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అవుతున్నారు. పేదరికం చదువుకు అడ్డుగోడ కాకూడదు. ప్రతి బిడ్డ బడిలో ఉండాలన్నదే మన ప్రభుత్వ లక్ష ్యం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, ఆశ వర్కర్, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలి

పరకాల ఏప్రిల్ 26 (ప్రభాత వార్త )

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఊరు, వాడ తోరణాలు, జెండాలతో సర్వాంగ సుందరంగా అలంకరించాలని బిఆర్ ఎస్ పరకాల మండల అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి పార్టీ శ్రేణులకు ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష ్యంగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 26 సంవత్సరాలు పూర్తయిందని చెప్పారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం లో వేడుకలను నిర్వహించాలన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పరకాల మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలకు రంగులు వేసి ఉదయం 8:00 గంటలకు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ఉదయం 9:00 గంటలకు మండల, గ్రామాల్లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరగాలని, మండల నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు అందరూ ఐక్యంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని మధుసూదన్ రెడ్డి కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి రూ 15 వేలు ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్ట ణంలోని 13వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కస్తాల భార తి ఊపిరితిత్తుల వ్యాధితో బాధప డుతుండగా వైద్య ఖర్చుల కోసం పలువురు అంగన్వాడీ కార్యకర్తలు రూ 15 వేలు సమ కూర్చుగా అంగ న్వాడీ టీచర్స్ యూనియన్ నాయ కురాలు శాంతారాజ్యం, ఆకుల రాము రజని,చిన్న పొంగు ప్రవీణ్ ల ద్వారా ఆదివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సునీత కుమారి, సురేష్ రమేష్, కిరణ్, రమేష్,లెనిన్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు

## బోర్ పంపును ప్రారంభించిన ఎన్ వి సుబ్బారావు

పాలకీడు ఏప్రిల్, 26, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలోని శ్మశానవాటిక వద్ద నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు. నీటి సౌకర్యం కోసం నూతన బోర్ పంపును ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కెలవత్ కిరణ్, పిట్టల చిన్న సైదులు, లక్మి,బీసీ సెల్ మండల అధ్యక్షులు పేరూరి నాగయ్య, ఉట్ల వెంకటేశ్వర్లు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, షేక్ ముస్తఫా ఉబ్బేపల్లి, గిరిబాబు, ఇటుకల శేఖర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 26,ప్రభాతవా ర్త



హుజూర్ నగర్ మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19971998 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ 20 సంవత్స రాల తర్వా తమళ్లీ కలిసి వారి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం గ్రామంలోని అంకతి అప్పయ్య మామిడి తోటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించు కున్నారు. విద్యార్థులు అందరూ కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపినారు.ఈ కార్యక్రమంలో గన్న కవిత, కీ తకృష్ణవేణి ,సరస్వతి, చంద్రకళ ,రమాదేవి, సుజాత, అంజమ్మ ,రమా, రజిని, కృష్ణ,వెంకటేశ్వర్లు, అబ్దుల్ సత్తార్, రవి ,సుధాకర్, నరసింహారావు ,పురుషోత్తం, నాగేశ్వరరావు,జానకిరామయ్య ,శ్రీను, వెంకటేశ్వర్లు సైదులు, ఆంజనేయులు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరతతో వాహన దారుల ఇక్కట్లు

నేరేడుచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త

పెట్రోల్ డీజిల్ కొరతతో నేరేడుచర్ల మండలము పట్టణంలోని వాహన దారులు గత రెండు రోజులుగా ఇక్కట్లకు గురవుతున్నారు, మండలంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో ఒకటి రెండు మినహా అన్ని పెట్రోల్ బంకుల్లో నిలువలు లేకపోవడంతో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండడంతో వాహన చోదకులు పెట్రోల్ కోసం బంకులచుట్టు తిరుగుతున్నారు, స్టాక్ ఉన్న బంకులలో సైతం మోటార్ వాహనాలకు వంద రూపాయల పెట్రోలు, కార్లకు 500 రూపాయల పెట్రోల్ మాత్రమే పోస్తుండడంతో దూర ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, ఆదివారం సాయంత్రా నికి దాదాపు అన్ని బంకుల్లో పెట్రోల్ నిల్వలు పూర్తిగా అయిపోయే అవకాశం ఉంది, వరి కోతల సీజన్అయిపోయినప్పటికీ పెట్రోల్ డీజిల్ నిల్వలోలేక పోవడంతో బంకులలో ద్విచక్ర భారీ వాహనాల బారులతో నిండిపోయాయి, తాము పెట్రోల్ డీజిల్ కోసం డబ్బులు చెల్లించి వారమైనప్పటికీ ఆయా కంపెనీలు సకాలంలో సరఫరా చేయడం లేదని



దీంతో పెట్రోల్, డీజిల్ నిల్వలో లేకుండా పోయినట్లు స్థానిక డీలర్లు పేర్కొన్నారు, యుద్ధం జరిగినసమయంలో సమృద్ధిగా లభించగాప్రస్తుతం పశ్చిమ ఆసియాలోయుద్ధంనిలిచిపోయినప్పటికీ కొరత ఏర్పడడంతో ప్రజలు చర్చించుకుంటున్నారు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక హుజూర్నగర్ శాసనసభ్యులు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని కంపెనీల నుండి త్వరితగతిన పెట్రోల్ డీజిల్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకొని వాహనదారుల ఇక్కట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

## అమరబోయిన రాములమ్మ మృతికి సంతాపం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సూర్యాపేట విద్యుత్ ఎస్ ఈ గా పనిచేస్తున్న అమరబోయిన శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్ ల మాతృమూర్తి అమర బోయిన రాములమ్మ ఆదివారం గుండెపో టుతో మరణించారు. ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి అమె మృతి పట్ల పలువురు విద్యుత్ అధికారులు, విద్యుత్ యూనియన్ నాయకులు, ఐఎన్టి యుసి నాయకులు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ కౌన్సిలర్ ఎడ్ల విజయ్, మామిడి వెంకటేశ్వర్లు, కందిబండ వెంకటే శ్వర్లు చలికంటి జానయ్య, సైదులు ధర్మారావు, బెల్లంకొండ గురవయ్య మేళ్లచెరువు ముక్కంటి, పలువురు కౌన్సిలర్లు, విద్యుత్ ఉద్యోగులు లైన్ మెన్ లు తదిత రులు పాల్గొన్నారు

## సజ్జాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా యరెడ్ల సైదిరెడ్డి

పాలకీడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



పాలకీడు మండలం సజ్జాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగినది. అధ్యక్షుడిగా యర్రెడ్ల సైదిరెడ్డి ఉపాధ్య క్షుడిగా, యరగొర్ల నవీన్ కార్యదర్శిగా నక్క శీను యూత్ అధ్యక్షుడిగా, మల్లికంటి,రవి యూత్ ఉపాధ్యక్షుడిగా మోదాల నాగరాజు, ఎన్నికయ్యారు

## మండుటెండల్లో ఇటిక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

చోద్యం చూస్తున్న సంబంధిత శాఖల అధికారులు మానవకుల సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పొడిచేటి ప్రభాకర్ గౌడ్





**హుజూర్ నగర్ రూరల్,ఏప్రిల్26, ప్రభాత వార్త:** బడి ఈడు పిల్లల బాగోగుల కోసం ప్రభుత్వాలు ఎన్ని కఠిన బాల కార్మికుల చట్టాలు తెచ్చినా అవి అమలు కాకపోవటంతో వారి బతుకులు మారట్లేదని మానవ హక్కుల సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పొడిచేటి ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ మండల పరిధిలో గోపాలపురం గ్రామములో ని మిర్యాలగూడ కోదాడ హై ప్రధాన రహదారి పై ఉన్న ఇటుక బట్టీలను మానవ హక్కుల సామాజిక న్యాయవేదిక బృంద సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ ఆ సమయములో ఎర్రటి ఎండలో వెట్టి చాకిరీ చేస్తూ పనిచేస్తున్న బాల కార్మికులను గమనించి వెంటనే బాల కార్మికులు పనిచేస్తున్న దృశ్యాలను వీడియోలు తీసి సంబంధిత వీడియో ఫుటేజీని హుజూర్ నగర్ ఎస్ఐ మోహన్ బాబుకు అలాగే స్థానిక లేబర్ ఆఫీసర్ కి వాట్సాప్ ద్వారా పంపించి ఫోన్ ద్వారా మాట్లాడి పిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు . బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ఇటుక బట్టి యాజమాన్యాలపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బాల కార్మికులలో ఎవరైనా తల్లిదండ్రులకు తెలియకుండా వచ్చి ఉంటే తల్లిదండ్రులను గుర్తించి వారి వద్దకు చేర్చాలని ఫోన్ లో విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

హుజూర్ నగర్ పట్టణ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1985 86 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళన వార్షికోత్సవం ఆదివారం పట్ట ణంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించారు. విద్యార్థులందరూ వారు చదువుకున్న తమ పాఠశాల ప్రాంగణంకు వెళ్లి రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గొర్రె లింగారెడ్డి తనయుడు సహా విద్యార్థి గొర్రె సదాశివానంద రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సౌజ న్యంతో నిర్మించిన భారతదేశ చిత్ర పట నమూనా ను ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల తో కలిసి ఆవి ష్కరించి అనంతరం ఒకరి యోగ క్షేమాలు మరొకరు తెలుసుకొని ఆత్మీయంగా గడిపారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ భూక్య సైదా నాయక్ హెచ్ఎం తాతరాజు శ్రీని వాసరావు రిటైర్డ్ ఉద్యోగి ఎమ్మెస్ ఎన్ రాజు, పూర్వ విద్యార్థులు ఎం దామోద రాచార్యులు ఆకుల రాము, గురు పాదం, గోపాల్ దాస్ వెంకటే శ్వర్లు, ముక్కా గణేష్, బిక్షపతి, షేక్ మహ బూబ్ అలీ జనిగల శ్రీను మురళి, సక్రునాయక్,సిహెచ్ వెంకటేశ్వర్లు తో పాటు 70 మంది పూర్వ విద్యా ర్థులు పాల్గొన్నారు



# అక్రమాలకు అడ్డాగా మారిన యాదగిరిగుట్ట

### ప్రసాద విక్రయశాలలో నామాత్రపు తనిఖీలు. సరుకుల గల్లంతు .. పట్టుబడిన వ్యక్తితో వెలుగులోకి వచ్చిన నిజాలు .. ఆలస్యంగా మేలుకొన్న దేవస్థానం అధికారులు .. పట్టుబడిన వ్యక్తిని సస్పెన్షన్ చేసిన అధికారులు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 26 (ప్రభాతవార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రసాద విక్రయ శాలలో వెలుగులోకి వచ్చిన అక్రమాల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఇప్పటివరకు కేవలం ఆరోపణలుగానే వినిపించిన "సరుకుల మాయం" అంశం, ఒక వ్యక్తిని సరుకులతో పట్టుకోవడం ద్వారా స్పష్టమైన ఆధారాలతో బయటపడింది. ఈ ఘటన తర్వాత అధికారులు తీసుకున్న చర్యలు, ముఖ్యంగా నామ మాత్రంగా నిర్వహించిన తనిఖీలు ఇప్పుడు మరింత విమర్శలకు దారితీస్తున్నాయి. వచ్చి నసమాచారం ప్రకారం, ఇటీవల నిర్వహించిన తనిఖీలలో అధికారులు కేవలం రిజిస్టర్లను పరిశీలించడం వరకు మాత్రమే పరిమితమయ్యారని తెలుస్తోంది. స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్‌అవుట్‌వర్డ్ ఎంట్రీలు, విక్రయాల లెక్కలు అన్నీ కాగితాలపైనే సరిపెట్టారని, వాస్తవ గోదాముల తనిఖీ, భౌతికంగా సరుకుల లెక్కింపు వంటి కీలక ప్రక్రియలను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విధమైన పైపై తనిఖీలు అసలు అవినీతిని బయటపెట్టడంలో విఫలమయ్యాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే, ఒక వ్యక్తి ప్రసాద విక్రయశాలలోని ప్రసాదాలు తయారుచేసే సరుకులను రహస్యంగా తరలిస్తున్న సమయంలో పట్టుబడిన ఘటన సంచలనంగా మారింది. దేవస్థానం పరిధిలోని గోదాముల నుండి తీసుకువచ్చినట్టు భావిస్తున్న విలువైన వస్తువులు చెత్తను తీసుకుపోయే వాహనంలో తరలిస్తున్న ఈ ఘటన ఒక్కసారిగా మొత్తం వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తింది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే అధికారులు స్పందించి, సంబంధిత వ్యక్తిని సస్పెండ్ చేసినట్టు ప్రకటించారు. అయితే ఈ సస్పెన్షన్ చర్యలు నిజంగా సమస్యకు పరిష్కారమా లేక ప్రజల ఆగ్రహాన్ని తాత్కాలికంగా చల్లార్చేందుకు తీసుకున్న చర్యలా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే, ఈ అక్రమాలు చాలా కాలంగా కొనసాగుతున్నాయని అనుమానాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పట్టుబడిన వ్యక్తి ఒక్కడేనా? లేక అతని వెనుక ఉన్నతాధికారుల హస్తం ఉందా అనే దానిపై స్పష్టత లేదు. లోతైన విచారణ జరపకుండా కేవలం ఒక వ్యక్తిని సస్పెండ్ చేయడం ద్వారా అసలు మూలాలను దాచిపెడు తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




కొంతమంది ఉద్యోగులు, కింది స్థాయి అధికారులు, బయట వ్యక్తులు కలిసి పనిచేసే వ్యవస్థీకృత అవినీతి ఉందని స్థానిక వర్గాలు అంటున్నాయి. రిజిస్టర్ల తనిఖీ విషయంలో కూడా అనేక లోపాలు బయటపడుతున్నాయి. ఎంట్రీలు సరైన సమయానికి చేయకపోవడం, తప్పుడు లెక్కలు నమోదు చేయడం, సరుకుల ప్రవాహాన్ని గందరగోళంగా చూపించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా జరిగాయని అనుమానిస్తున్నారు. ఇవన్నీ ఉన్నప్పటికీ, అధికారులు వాటిని గమనించకపోవడం లేదా గమనించినా పట్టించుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నా యి. ఈ ఘటన నేపథ్యంలో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం వంటి పవిత్ర స్థలంలో ఇలాంటి అక్రమాలు జరగడం, వాటిని నియంత్రించడంలో అధికారులు విఫలమవడం భక్తుల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని అంటున్నారు. కేవలం సస్పెన్షన్‌లతో కాకుండా, పూర్తి స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే సంపూర్ణ వ్యవస్థ మార్పు అవసరం. డిజిటల్ స్టాక్ మానిటరింగ్, సీసీటీవీ పర్యవేక్షణను బలోపేతం చేయడం, అకస్మాత్తుగా జరిగే తనిఖీలు, బాహ్య ఆడిట్ వ్యవస్థలు ప్రవేశపెట్టడం వంటి చర్యలు తీసుకోవాలి. లేకపోతే, ఇలాంటి నామ మాత్రపు తనిఖీలు కొనసాగితే సమస్యలు మరింత లోతుగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద, ఒక వ్యక్తిని పట్టుకోవడం ద్వారా బయటపడిన ఈ ఘటన, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమాలకు కేవలం పైపొర మాత్రమేనని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు నిజాయితీగా వ్యవహరించి, వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం అత్యవసరం అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# జనగణన-2027లో స్వీయ గణనకు నేటి నుండి అవకాశం

**సూర్యాపేట, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)**
:జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియకు నేటి నుంచి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆయన కోరారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ముద్రిత, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రదర్శన (పవర్ పాయింట్ ప్రజెంటేషన్) ద్వారా స్వీయ గణన నమోదు విధానాన్ని వివరించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10, 2026 వరకు ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుందని, ఈ కాలంలో ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు తదితర అంశాలను అధికారిక జాల వేదిక (వెబ్ పోర్టల్) ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చున్నారు. ఈసారి జనగణనలో తొలిసారిగా స్వీయ గణనను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది దేశాన్ని డిజిటల్ దిశగా ముందుకు తీసుకెళ్లే కీలక అడుగని పేర్కొన్నారు. మొబైల్ నంబర్, ఒకసారి ఉపయోగించే గుప్త సంకేతం (ఓటీపీ) ఆధారంగా సురక్షి త జాల వేదికలో నమోదు ప్రక్రియ జరుగుతుందని, గృహస్థులు తమ నివాస స్థలాన్ని డిజిటల్ పటంలో ఖచ్చితంగా గుర్తించాలని సూచించారు. వివరాలు పూర్తిచేసిన తర్వాత ప్రత్యేక స్వీయ గణన గుర్తింపు సంఖ్య (ఎస్‌ఈ ఐడీ) సంక్షి ప్త సందేశం లేదా ఈమెయిల్ ద్వారా అందుతుందని తెలిపారు. స్వీయ గణన చేసినప్పటికీ గణకుడు (ఎన్యూమరేటర్) గృహ సందర్శన తప్పనిసరిగా ఉంటుందని, వారు ఎస్‌ఈ ఐడీ ఆధారంగా వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేసి తుది సమర్పణ చేస్తారని చెప్పారు. స్వీయ గణన చేయని కుటుంబాల వివరాలను గణకుడు స్వయంగా నమోదు చేస్తారని వివరించారు. ప్రజలు తమ ప్రస్తుత నివాస ప్రదేశానికే సంబంధించిన వివరాలను నమోదు చేయాలని, స్థల గుర్తింపును ఖచ్చితంగా చేయాలని, ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలని సూచించారు. తుది సమర్పణకు ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని, తప్పు సమాచారం ఇస్తే వివరాలు సరిపోలకపోవచ్చని హెచ్చరించారు. జాల వేదికలో ప్రవేశించి ఓటీపీ ధృవీకరణ పూర్తి చేసి, నివాస స్థలాన్ని సరిగా గుర్తించి కుటుంబ వివరాలు నమోదు చేయాలని, సమర్పణ అనంతరం లభించే ఎస్‌ఈ ఐడీని భద్రపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొనడం ద్వారా ఖచ్చితమైన జనగణన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ఎస్‌వోలు ఇస్లావత్ ఓబులాలు, వి. రామారావు, ఎం. రాజేష్, దున్న శ్యామ్ తదితరులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మే 1న జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



:మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో మే 1న జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరపత్రాలను సర్పంచ్ కడెం పాండురంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్య మరిచేందుకు హిందువులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం కార్యక్రమానికి కాశి 41వ పీఠాధిపతి శ్రీ శ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామి పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్, హిందూ సమ్మేళన సమితి కొండమడుగు ఉప మండలం అధ్యక్షులు మాశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కడెం సాయి ప్రసాద్, కార్యదర్శులు కనక బోయిన రాజ మల్లేష్, అరిగే వెంకటేష్, వార్డు సభ్యులు భాను శ్రీ వేణు, మంద భాస్కర్, కడెం వెంకటేష్, కనక బోయిన కిషోర్, రాష్ట్రీయ స్వయంసేవక్ సభ్యులు అంశాల అరవింద్, దూసరి నరేష్, గోమాత పరిరక్షణ సమితి నాయకులు బాబు రావు, నాయకులు దేశం శ్రీనివాస్ గౌడ్, దేశం శ్రీకాంత్, భజన మండలి సభ్యులు మాదిరెడ్డి శివరాం రెడ్డి, జస్వంత్ సింగ్, అల్లాదుర్గం మహేష్, శివ చరణ్ సింగ్, శివలక్షి ్మ, గుండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్లకు అన్ని రకాల వసతులు కల్పించాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)**
:సూర్యాపేట పట్టణం నడిబొడ్డిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన 30 ఎకరాల విశాలమైన ప్రదేశంలో పటేల్స్ పెరల్ పేరుతో కౌన్సిలర్ తన్వీర్ ఆద్వర్యంలో అతిపెద్ద వెంచర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేట కలెక్టరేట్ సమీపంలోని పటేల్స్ పెరల్ వెంచర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. న్ని రకాల అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణానికి అనువుగా అభివృద్ధి చేసిన ఫార్చ్యూన్ గ్రూప్, ఆశ్వి కన్స్ట్రక్షన్స్ వారికి అభినందనలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశంలో అన్ని సౌకర్యాలతో, ప్లాట్లు చేశారని, పట్టణ ప్రజలు ప్లాట్ల కొనుగోలు చేయడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. కేవలం రెండు మూడు నెలలలోనే ఈ ప్లాట్లు అన్ని కూడా కొనుగోలు అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. కౌన్సిలర్ తన్వీర్ కుటుంబం ఇక్కడ స్థానికంగా భూస్వాములని, వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు తన్వీర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, పార్చ్యూన్ గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతు వేషధారణలో వినూత్న అవగాహన

**మోతె, ఏప్రిల్ 26 ప్రభాత వార్త.**
.మండలం లోని మామిళ్ళగూడెం వారసంతలో ఆదివారం గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రతపై మద్దిరాల జడ్పిహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ రైతు వేషధారణలో వినూత్నంగా అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు."నో డ్రగ్స్ - సేవ్ లైఫ్" నినాదంతో కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంచికంటి వెంకటనారాయణ, రామకృష్ణ, రాము, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు



# జనగణన - 2027 స్వీయ గణనకు అవకాశం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగణన – 2027 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)ప్రక్రియకు నేటినుండి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబవివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఈనెల26 నుండి మే 10వ తేదీవరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందని, ఈ కాలంలో ప్రజలు తమ ఇంటివివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు వంటి వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా సులభంగా నమోదు



చేయవచ్చన్నారు. ఈసారి జనగణనలో తొలిసారిగా స్వీయ గణన విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది దేశాన్ని డిజిటల్ దిశగా తీసుకెళ్లే కీలక అడుగని పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వీయ గణన నమోదు విధానాన్ని మీడియా ప్రతినిధులకు వివరించారు. స్వీయగణన ప్రక్రియలో మొబైల్ నంబర్, ఓటీపీ ఆధారంగా సురక్షితంగా నమోదు చేసుకోవచ్చని, నివాస స్థలాన్ని డిజిటల్‌మ్యాప్‌లో ఖచ్చితంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలు పూర్తిగా నమోదు చేసిన అనంతరం ప్రత్యేక ఎస్‌ఈ ఐడీ అందుతుందని చెప్పారు. అలాగే, స్వీయ గణన చేసినప్పటికీ ఎన్యూమరేటర్ గృహ సందర్శన తప్పనిసరి అని, వారు ఎస్‌ఈ ఐడీ ఆధారంగా వివరాలను ధృవీకరించి తుది సమర్పణ చేస్తారని వివరించారు. స్వీయగణన చేయని కుటుంబాల వివరాలను ఎన్యూమరేటర్లు స్వయంగా నమోదు చేస్తారని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ ఎం.రామరాజు స్వీయ గణన విధానంపై వివరించి, పోర్టల్‌లో లాగిన్ అయి ఓటీపీ ధృవీకరణ అనంతరం నివాస స్థలాన్ని మ్యాప్‌లో గుర్తించి పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. సమర్పణ తర్వాత లభించే ఎస్‌ఈ ఐడీని భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రజలు తప్పకుండా స్వీయ గణనలో పాల్గొని ఖచ్చితమైన జనగణనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఓ చిన్న కోట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన పల్లె దవాఖానాల నిర్మాణం పనులు..!

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. వైద్యుల కొరతతో దెబ్బతింటున్న సేవలు**

**- గ్రామీణ ప్రజల ఆందోళన**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పల్లె దవాఖానా భవనాల నిర్మాణం పనులు బచ్చన్నపేట మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో మొత్తం ఆరు పల్లెదవాఖానా భవనాల నిర్మాణానికి ఒక్కోటి రూ. 20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ప్రతీభవనాన్ని సుమారు 1020 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు గదులు, స్టోర్‌రూమ్‌తో నిర్మించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం రెండు భవనాల నిర్మాణమే సుమారు 80శాతం పూర్తికాగా, మిగతా నాలుగు భవనాలు ఇంకా నిర్మాణ దశకే చేరకపోవడం గమనార్హం.

**- మధ్యలోనే ఆగిన పనులు..:**

బచ్చన్నపేట మండలకేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఒక పల్లెదవాఖాన భవనం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మధ్యలోనే




నిలిచిపోయింది. నెలల తరబడి పనులు పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పనులు సక్రమంగా సాగడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**-తాత్కాలిక భవనాల్లోనే వైద్యసేవలు..:**

పలు గ్రామాల్లో భవనాలు పూర్తి కాకపోవడంతో తాత్కాలిక ఏర్పాట్లలోనే వైద్యసేవలు కొనసాగుతున్నాయి. దీంతో రోగులకు అవసరమైన సౌకర్యాలు అందడంలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు గ్రామంలోనే వైద్యం పొందాలనే ఆశించినా, సమీప పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**- వైద్యుల కొరత తీవ్రం..:**

ఇక పల్లె దవాఖానాల్లో వైద్యుల కొరత మరింత సమస్యగా మారింది. నియామకాలు చేపట్టినా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడానికి వైద్యులు ముందుకు రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. కొన్నిచోట్ల ఏఎన్ఎంలతోనే దవాఖానాలు నడుస్తుండగా, ఎంబీబీఎస్ వైద్యులస్థానంలో మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమిస్తున్నారు. అయితే వారు కూడా వివిధ కారణాలతో ఉద్యోగాలు వీడడంవల్ల సేవలకు అంతరాయం కలుగుతున్నాయి. సాధారణ జ్వరం, జలుబు వంటి వ్యాధులకు మాత్రమే మందులు అందించగలుగుతున్న పరిస్థితి నెలకొనగా, ఇతర రోగులను జిల్లా లేదా ప్రాంతీయ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు.

**- ప్రజల డిమాండ్..:**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి తగిన వైద్య సిబ్బందిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు గ్రామాల్లోనే వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

# రైతన్నకు తప్పని తిప్పలు..



**ధాన్యం కొనుగోలుచేసి వెంటనే మిల్లులకు తరలించాలి**

**- బీఆర్ఎస్ డిమాండ్**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

ప్రస్తుతం ధాన్యంకొనుగోలు ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నిజంగా ఆందోళనకరంగా ఉన్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలవద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి రావడం రైతులకు పెద్ద పరీక్షగా మారిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కట్కూరు గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కట్కూరు గ్రామంలో రైతులు మార్కెట్లో వరిధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలుగా పోసి కొనుగోలుకేంద్రాల వద్ద నెలరోజుల నుండి ఎదురుచూడడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటుచేసిన ఐకెపిసెంటర్ కొనుగోలు ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు రెండులారీల ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలించారన్నారు. ఇక మిగతా ధాన్యమంతా కూడా కుప్పలుగా పోసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వ అధికారులు కానీ ప్రభుత్వంగాని ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని, దిక్కుతోచని స్థితిలో రైతన్నల పరిస్థితి ఉందంటున్నారు. ఇంకో 29రోజులలో రోహిణి కార్తె రాబోతుందని, తిరిగి పంట విత్తుకోవలసిన సమయం ఆసన్నమవుతున్నా.. ఇంకా పండించిన పంట మార్కెట్లోనే ఉండడంవల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు త్వరగా చర్యలు తీసుకుని, పిఎసిఎస్, ఐకెపిసెంటర్ల ద్వారా ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోళ్లు చేసి రైస్ మిల్లులకు తరలించడానికి ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజుగౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముసిని శ్రీశైలంగౌడ్, వార్డు మెంబర్ అంజమ్మరామచంద్రారెడ్డి, రెడ్డబోయిన విదేయ్‌కుమార్, పబ్బాల రాజు, ఏనుగుల శ్రీనివాస్, తుడుము సత్తయ్య, మరికింద బుచ్చయ్య, కోలబాను రమేష్, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్



**మునుగోడు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

మునుగోడులో అంబేద్కర్ సంఘం సమావేశంను ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని నియమించారు. సంఘం అధ్యక్షుడుగా పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ముచ్చపోతుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బెల్లపు బాల శివరాజు, కోశాధికారిగా ముచ్చపోతుల తరుణ్, సాంస్కృతిక కార్యదర్శి పెరుమాళ్ళ నరసింహ, ప్రచార కార్యదర్శిగా గోలి శ్రీనివాస్, క్రీడల కార్యదర్శిగా దాసరి సాయిచంద్ తోపాటు కమిటీ సభ్యులు నియమించబడ్డారు. గౌరవ సభ్యులు గాదరి శరణార్థి, గోలి చెన్నకేశవులు, ముచ్చపోతుల నరసింహ, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పినందుకు, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికయిన కమిటీలో గోలి మారయ్య, గోలి చంద్రమోళి, లక్కయాదగిరి, లక్క స్వామి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, పోగుల దేవేందర్, కులస్తులు, అంబేద్కర్‌సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో శ్రీ వాసవిమాత జయంతి



**చండూరు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలపడంతో ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం నుంచి మా సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యులు కూడా మున్సిపాలిటీ అభివృద్ధికోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, ఆర్యవైశ్యసంఘం సభ్యులు తాడిశెట్టి వెంకన్న, తాడిశెట్టి గంగాధర్, తేలుకుంట్ల శ్రీనివాసులు, మంచుకొండ రామూర్తి, వాస రాంబాబు, తాడిశెట్టి అనురాధ, తాడిశెట్టి రజిత, సోమరపు విజయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**నెక్కొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నెక్కొండ వాసవి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఉపాధ్యాయులను స్టేజ్ పైకి ఆహ్వానించి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం 2005–2006 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తమ తీపి గుర్తులను నెమరు వేసుకొని ఆటల పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమారు 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు